నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
ఆదివారం 5 మార్చి 2023



లిటిల్ స్కాలర్ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్

మహబూబ్ నగర్ : స్థానిక లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ను ఘనంగా నిర్వహించారు. దాదాపుగా 400 మంది విద్యార్థులు వివిధరకాలైన విజ్ఞాన శాస్త్ర మాడల్స్ ని ప్రదర్శించినట్లు పాఠశాల డైరెక్టర్ సుషమ్నా రాయ్ తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన మాడల్స్‌ని మెచ్చుకొని అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ మాట్లాడుతూ సైన్స్ రంగంలో మొదటిసారిగా నోబెల్ బహుమతిని పొందిన భారతీయ శాస్త్ర వేత్త సర్ సి.వి.రామన్ జన్మదినమైన ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినంగా జరుపుకుంటారని చెప్పారు. సైన్సు ఉపాధ్యా యులు. ఎన్.ఆంజనేయులు,అమీర సదఫ్ దూర్ధాన,భార్గవి, ఫర్హానా,సింధు, లను అభినందించారు.పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రహీం, విద్యార్థులకు జూనియర్ సీనియర్ విభాగాలలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు సర్టిఫికెట్స్ అందజేశారు

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్

రాజపూర్ మండలంలోని చోక్కంపేట్ గ్రామానికి చెందిన మంచాల సరిత(20) మరణించారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి తెలిపారు. ఆయన స్పందించి మంచాల సరిత మృతికి సంతాపం తెలిపి, రూ. 5 వేల ఆర్థిక సాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మంచాల కృష్ణయ్య, వార్డు సభ్యులు మంచాల జ్యోతి, మంచాల మల్లేష్, మంచాల రాజు, మంచాల యాదయ్య, హన్మంతు, శ్రీశైలం, చెన్నయ్య, లక్ష్మీ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ జామ్

జిల్లాలు పెరిగినా... ప్రమాద నివారణ చర్యలు చేపట్టినా... పట్టణ వాసులకు మాత్రం తిప్పలు తప్పడం లేదు. పాదాచారుల కోసం ఏర్పాటు చేసిన రోడ్లను కొందరు చిరు వ్యాపారులు అక్రమించుకొని ట్రాఫిక్ సమస్యను సృష్టిస్తున్నారు. పెరుగుతున్న వాహనాలతో పాటు రోడ్లు వెడల్పు లేక వాహన దారులు పడే ఇబ్బందులు వర్ణనాతీతం.నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్,వనపర్తి,గద్వాల, నారాయణపేట జిల్లాలలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారింది. 30 ఏండ్ల క్రితం అప్పటి జనాభాను దృష్టిలో ఉంచుకొని నిర్మించిన రోడ్ల విస్తరణ చేపట్టకపోవడంతో సమస్య జఠిలంగా మారింది. చౌరస్తాతో పాటు ప్రధాన వీధుల్లో రోడ్ల మీద ఉన్న చిరువ్యాపారులకు ఓ స్థలం కేటాయించాలని ట్రాఫిక్ సమస్యను ఎప్పటికప్పుడు పోలీసులు నియంత్రించాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

- విచ్చలవిడి వాహనాలు, రోడ్లపైనే చిరువ్యాపారులు
- కొత్త జిల్లాలో తలనొప్పిగా మారిన రోడ్ల విస్తరణ
- నియంత్రణ చేపట్టని ట్రాఫిక్ అధికారులు
- ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్న పట్టణాలు
- అజాగ్రతలో ఆర్టీసీ డ్రైవర్లు
- ఆందోళనలో పట్టణ, మున్సిపాలిటీ వాసులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పెరుగుతున్న ఆటోలు, బస్సులు, లారీలు, ద్విచక్ర వాహనాల రద్దీ ఈ మద్య కాలంలో బాగా పెరిగింది.దీంతో ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ రద్దీ కావడం వల్ల పాదాచారులు, వినియోగ దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా నాగర్‌కర్నూల్ పట్టణంలోత ఈసమస్య బాగా



పెరిగిపోయింది. ముఖ్యంగా గాంధి పార్కు సమీపంలో నాగనూల్ రోడ్డును ఈ మద్య కాలంలో రోడ్డును వెడల్పు చేశారు. విశాలంగా రోడ్డు అయిందన్న పేరే గాని ఫుట్‌పాత్ మీద వాహనాలు నిలపడం, టీ కోట్లు, చిరుబండారాల అమ్మకాలు, ఆటోలు, కార్లు నిలపడం వల్ల వినియోగ దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లక్షలు డిపాజిట్ చేసి షాపులు కొనుగోలు చేసిన వారు అక్రమంగా వాహనాలు నిలపడం వల్ల వ్యాపారులు ఆశించిన స్థాయిలో జరగడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ట్రాఫిక్ నియంత్రణ అధికారులు స్పందించి వెంటనే రోడ్డుకు అడ్డంగా ఉండే వాహనాలు తొలగించాలని కోరుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోనూ ట్రాపిక్ సమస్య ఉంది. బస్టాండ్ నుంచి బయటకు వచ్చే వాహనాలు, లోపటికి వెళ్లే వాహనాలు అతివేగం మీద స్తున్నాయి. రోడ్డు మీద వచ్చే వాహనాల అదుపు లేకుండా పోయింది. దీంతో అనేక సార్లు ప్రమాదాలు జరిగిన ఘటనలున్నాయి. ముఖ్యంగా అంబేద్కర్ చౌరస్తా, తెలంగాణ చౌరస్తా, గడియారం, పాన్ చౌరస్తా పాత బస్టాండ్, పిల్లల మర్రి, బగీరథ కాలనీ, పద్మావతి కాలనీ, బొయపల్లి గేట్ వద్ద అనేక ప్రాంతాలల్లో రద్దీ బాగా పెరిగిపోయింది.అయితే ఫూట్ పాత్‌కు వదలిన ప్రాంతాన్ని పండ్లు, చెప్పులు ఇతర తినుబండారాల వ్యాపారులు ఉంటారు. వాహనాలు ఉండటం వల్ల ఇబ్బందులు నెలకొన్నాయి. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యను నియంత్రణ చేయాల్సిన అవసరముంది.

వనపర్తిలోనూ..ఇదే పరిస్థితి నెలకొంది. ఇరుకు రోడ్లలో వాహనాల రద్దీ ఉంటోంది. దీనికి తోడు రోడ్ల విస్తరణ జరుగుతండటం, ఇళ్ల కూల్చీవేత వల్ల రోడ్డన్ని మట్టి మయం అయ్యింది.రోడ్ల వెంట వాహనాలు పోవడానికి ఇబ్బందులు ఏర్పడ్డాయి.రాజీవ్‌చౌక్, అంబేద్కర్, బాస్టాండ్ సమీపంలోనూ... ఇదే పరిస్థితి నెలకొంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోడ్ల విస్తరణ చేయాలని ప్రజలు కోరారు. ముఖ్యంగా ఫూట్ పాత్ మీద ఉండే చిరు వ్యాపారులకు ప్రత్యేక స్థలం కెటాయించాలని చిరు వ్యాపారులు కోరుతున్నారు. గద్వాల, నారాయణ పేటల్లోనూ..ఇదే పరిస్థితి నెలకొంది.

ట్రాపిక్ నియంత్రణ ఏది

అట్టాహాసంగా జిల్లాలు ఏర్పాటు చేశారు. పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా రోడ్ల విస్తరణ మరిచారు.నాగర్‌కర్నూల్ లాంటి పట్టణాలలో రోడ్ల విస్తరణ చేసినా.. చిరు వ్యాపారులు రోడ్లమీదనే వ్యాపారాలు చేసుకుంటున్నారు. వాహనాలు రోడ్డుమీద నిలిపినా.. చర్యలు లేవు. అందుకే చిరు వ్యాపారులకు ఓ ప్రత్యేక వ్యాపార సముదాయాన్ని నిర్మించి ఇవ్వాలి. ట్రాఫిక్ నియంత్రణకు అటు పోలీసులు, ఇటు ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు.

చిరు వ్యాపారులకు ఉపాధి కల్పించాలి

పట్టణం శరవేగంగా పెరుగుతుంది. అందుకు అనుగుణంగా రోడ్లవిస్తరణ చేయాలి. ముఖ్యంగా రోడ్ల విస్తరణ తర్వాత ఉపాధి కోల్పోయిన చిరువ్యాపారులకు ఓ ప్రత్యేక సెంటర్‌లో ఉపాధి చూపాలి.ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తున్న వాహన దారులను నియంత్రణ చేయాలి. పేదలకు ఇబ్బందులు లేకుండా చూడాలి.

పొదిల రామయ్య,
సీఐటీయూ ఉపాధ్యక్షులు, నాగర్‌కర్నూల్ జిల్లా

మంత్రి శ్రీనివాస్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ముదిరాజ్ భవన్ నిర్మాణం కోసం రూ.2 కోట్ల నిధులను అందజేస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాకు చెందిన ముదిరాజ్ నాయ కులు, ప్రజాప్రతినిధులు, యువత మంత్రి శ్రీనివాస్ గౌడ్, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు తెలంగాణ చౌరస్తా వద్ద క్రేన్ ద్వారా మూడ చైర్మన్ గంజి వెంకన్న ,హన్వాడ ఎంపీపీ బాలరాజు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మూడ చైర్మన్ గంజి వెంకన్న మాట్లాడుతూ గతంలో ఒక చిన్న కమ్యూనిటీ హాల్ నిర్మించాలన్నా నాయకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సి వచ్చేదని ముడా చైర్మన్ గంజి వెంకన్న తెలిపారు. శ్రీనివాస్ గౌడ్ గత ఎనిమిది ఏళ్లలో కేవలం ముదిరాజ్ కమ్యూనిటీ హాళ్లకోసమే సుమారు రెండు కోట్లు కేటాయింపు చేశారన్నారు.2014 ముందు ముదిరాజులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకున్నారన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి ముడా చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, ఎంపిపి, సింగిల్ విండో చైర్మన్, అనేకమంది కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు సహా ప్రజా ప్రతినిధులుగా అనేక మందికి అవకాశం లభించిందన్నారు. ముదిరాజ్ భవన్ నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించడం గొప్ప విషయమన్నారు. ఇదంతా మంత్రి శ్రీనివాస్ గౌడ్ పనితీరుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, ఎంపీపీ బాలరాజు, కౌన్సిలర్లు కిషోర్ కుమార్, పటేల్ ప్రవీణ్, నరేందర్, నవకాంత్, బీఆర్ఎస్కేవి జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, జిల్లా మత్స్యశాఖ పర్సన్ ఇంచార్జి సత్యనారాయణ, నాయకులు రామకృష్ణ, దోమ పరమేష్, వర్ద భాస్కర్, గోనెల రాజు,రాజుఎన్టీఆర్, సత్యపాల్, తిమ్మసానిపల్లి రాజు,గంజి వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ- హన్వాడ



మండల పరిధిలోని మునుమోక్షం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు హెచ్ఎంగా మణికంఠ ఎంఈఓ గా శ్రీశైలం డీఈవోగా రక్షిత తమ విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాటాడుతూ తమకు విధుల పట్ల బాధ్యతలు తెలిసి వచ్చాయని అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు తమ సొంత ఖర్చులతో జి స్వప్న ఉపాధ్యాయురాలు ప్యాడులను అందజేశారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం కిష్ట నాయక్ ఉపాధ్యాయులు సంపత్ కుమార్ ఉపాధ్యాయురాలు ఏ స్వప్న జి స్వప్న రమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

నవ తెలంగాణ- మిడ్జిల్



ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేది ఉపాధ్యాయులేనని హెచ్ఎం శ్యామల కుమారి అన్నారు. శనివారం మండలంలోని యుపిఎస్ చిల్వేర్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయలు.వెంకటయ్య ,గురుప్రసాద్ గౌడ్ , హర్యా, శ్రీలత ,రమేష్ గౌడ్ , రాఘవేందర్ గౌడ్ లు పర్యవేక్షకలుగా పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



జడ్చర్ల : మండలంలోని ఇందిరానగర్ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సంద్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు శారదమ్మ మాట్లా డుతూ పిల్లలు పై స్థాయికి ఎదిగి మంచి మంచి ఉద్యోగాల్లో రాణించలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు, స్వీట్లు పంచారు.కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ శారదమ్మ,3టి ఫౌండేషన్ చైర్మన్ కడమంచి చెన్నయ్య, ఉపాధ్యాయులు వెంకటేష్, పుష్పలత, జ్యోతిలు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను ఎమ్మెల్సీకి అవకాశం ఇవ్వండి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి గాలి హర్షవర్ధన్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహబూబ్ నగర్ టౌన్ లో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలను ప్రచారంలో నిర్వహించారు. గాంధీ రోడ్ హై స్కూల్. మైనారిటీ గర్ల్స్ పాఠశాల. పాలిటెక్నిక్ కళాశాల, వీరన్న పేట ప్రభుత్వ పాఠశాల, ఏనుగొండ ప్రభుత్వ పాఠశాలలో ఆయన ఉపాధ్యాయ కలిసి ఓటు వేయాలని కోరారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన హర్షవర్ధన్ రెడ్డి గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రశ్నించే గొంతుని ఎమ్మెల్సీగా శాసనమండలి కు పంపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా, సీనియర్ నాయకులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, అజీజ్. జహీర్, ఏనుగొండ మురళి గారు ఫయాజ్ , శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించుకుందాం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో బలపరిచిన గాలి హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించుకుందామని పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్ రెడ్డి గారితో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గాల వారీగా, మండలాల వారీగా నాయకులు పాఠశాలలకు వెళ్లి టీచర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి గారికి ఓటు వేయాల్సిందిగా ప్రచారం నిర్వహించాలని దిశ, నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ గారు, సంజీవ్ ముదిరాజ్ గారు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిబాబా గారు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు జహీర్ అక్తార్ , జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్ గారు, జిల్లా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బెనహర్, జిల్లా అధ్యక్షుడు అవేజ్ గారు మరియు కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ విభాగాల కాంగ్రెస్ అధ్యక్షులు, టౌన్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మండలాల కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

ఆగి ఉన్న ట్రాక్టర్ ట్రాలీ ఢీ: వ్యక్తి మృతి

నవ తెలంగాణ -ఊట్కూర్

ఆగి ఉన్న ట్రాక్టర్ ట్రాలీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన పట్ల ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేశామని సీఐ సీతయ్య అన్నారు. శనివారం మక్తల్ సీఐ కార్యాలయంలో ఉట్కూర్ ఎస్సై రాములతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఊట్కూర్ మండలం లో బిసి రెడ్డి పల్లి తండా దగ్గర రోడ్డుపై ఒక ట్రాక్టర్ అడ్డంగా నిలుపుదల చేసిన వ్యక్తి డ్రైవర్ రోడ్డుపై ట్రాక్టర్ నిలుపుదల చేస్తే ఎవరైనా అనుకోకుండా ప్రమాదాలకు గురవుతారని తెలిసి కూడా రోడ్డుపై నిలపడం చట్టరీత్యా నేరమన్నారు. ఇకపై జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా జరగకూడదు అని నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని సిఐ సీతయ్య అన్నారు. ధన్వాడ గ్రామానికి చెందిన సుధాకర్ గత నెల 28 రాత్రి అందాజ ఏడు గంటల సమయంలో బజాజ్ ఫైనాన్స్ లో కలెక్షన్ చేయడానికి ఊట్కూరు మండలానికి వచ్చి తిరుగు ప్రయాణం వెళ్తుండగా రోడ్డుకు అడ్డంగా నిలిపిన ట్రాలీకి ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు అనంతరం ఆ వ్యక్తిని అటుగా వెళ్లేవారు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. సుధాకర్ భార్య మనస్విని ఫిర్యాదు మేరకు ఊట్కూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి సదరు వ్యక్తినీ నేడు రిమాండుకు తరలిస్తున్నట్లు సిఐ సీతయ్య ఎస్సై రాములు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజ కవర్గం కల్వకుర్తి మండల పరిధి లోని లిరఘుపతి పేట గ్రామంలో మూడు రోజుల క్రితం వడ్డేమాన్ ఈశ్వరయ్య చని పోయారు. ఈ విషయం గ్రామ యువకులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసు కెళ్లారు.ఆయన స్పందించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుం బానికి 3వేల వేలరూపాయలు ఆర్థిక సాహయం చేశారు. కార్యక మంలో నార్ల కంటి రాజు, వడ్డేమాన్ శ్రీను, నార్లకంటి జగన్, బాలస్వామి, ఆకుతోట రవి, రామ్ వడ్డేమాన్ ఈశ్వరయ్య వడ్డేమాన్ నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

6న చలో హైదరాబాద్



మహబూబ్ నగర్ : కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మార్చి 6 చలో లేబర్ కమిషనర్ హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిఐటియు రాష్ట్ర నాయకులు కే గోపాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి పిలుపునిచ్చారు. శనివారం సీఐటీయూ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చలో లేబర్ కమిషనర్ కార్యాలయం గోడపత్రికను సిఐటియు జిల్లా కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కిల్లెగోపాల్ నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ లో కనీస వేతనాలు వెంటనే సవరించాలని, ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు రంగాలు జీవో నెంబర్ 21 ,22, 23, 24 ,25 లను గెజిట్ చేయాలని, కనీస వేతనాలు 26,000 అమలు చేస్తూ జీవో విడుదల చేయాలని. పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక దృష్ట్యా రోజుకు 7 గంటలు వారానికి ఐదు రోజుల పని దినాలు ఉండాలని, కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు. పిఎఫ్, ఈఎస్ఐ, సెలవులు, బోనస్, గ్రాటివిటీ అమలు పరచాలని .వలస కార్మికులకు 1979 అంతర్రాష్ట్ర వలస కార్మిక చట్టం ప్రకారం హక్కులు, సౌకర్యాలు అమలు పరచాలన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధగాలయ్య, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎర్ర నరసింహులు, సీఐటీయూ నాయకులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని తీర్మాలపూర్ గ్రామనికి చెందిన చాకలి నర్సిములు(55) అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతికి సంతాపం ప్రకటించారు. యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, మలగాళ్ల చంద్రయ్య, పోలేపల్లి నర్సిములు, యువ నాయకులు గుర్రంకడి యాదగిరి, కావాలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

8న ఉచిత క్యాన్సర్ క్యాంప్

జడ్చర్ల : ఈ నెల 8వ తేదీ మహిళ దినోత్సవం సందర్భంగా స్థానిక డిగ్రీ కళాశాలలో మహిళ ల కోసం క్యాన్సర్ పై ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో పర్యటించిన పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చాలామంది మహిళలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు క్యాన్సర్ లక్షణాలను తెలియజేసేందుకు మహిళా దినోత్సవం రోజున పెద్ద ఎత్తున ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి మహిళలకు తగు సూచనలు ఇచ్చి ంది చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఆరోగ్య శాఖకు క్యాన్సర్ లక్షణాలు ఉన్న మహిళలను గుర్తించవలసిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా క్యాన్సర్ క్యాంప్ హాజరై పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

మిడ్జిల్ : ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి నా వంతు ఎప్పుడు కృషి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నాగరాజు గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని -చిల్వేర్ పాఠశాలకు 20,000 విలువగల సౌండ్‌ను అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బంది శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వెంకటయ్య గౌడ్, పాఠశాల చైర్మన్ బలస్వామి , ప్రధానోపాధ్యాయురాలు. శ్యామలా కుమారి, ఉపాధ్యాయులు. వెంకటయ్య , గురుప్రసాద్ గౌడ్ , హర్యా , శ్రీలత , రమేష్ గౌడ్ , రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ వైఖరి రాష్ట్ర ప్రజలకు నష్టం: సీపీఐ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ వైఖరి రాష్ట్ర ప్రజలకు నష్టమై సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాలా వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన విధానానికి అడ్డుపడుతూ ప్రభుత్వ విధానాలకు మద్దతు ఇవ్వకుండా నడుచుకుంటున్నా రాష్ట్ర గవర్నర్ వైఖరి రాష్ట్ర ప్రజలకు నష్టమని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదించిన 10 ఫైల్ పై సంతకాలు పెట్టకుండా ప్రజలకు నష్టం చేసే విధంగా నడుచుకుంటుందని అన్నారు. చివరికి సుప్రీంకోర్టుకు వెళ్లడం సిగ్గుచేటని వారు అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. అన్ని వ్యవస్థలను ధ్వంసం చేస్తూ ప్రతిపక్షాలపై పెత్తనం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తుందని వారు అన్నారు. మన ఫెడరల్ వ్యవస్థను విచ్ఛినం చేసి మనువాద విధానాన్ని వేగంగా అమలు చేస్తుందని ఆరోపించారు. ఈడి ఐటి సిబిఐ సంస్థలను ప్రతిపక్ష పార్టీలపై ప్రయోగిస్తూ నియంతృత పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తూ కార్పొరేట్లకు రాయితీలు పేదలపై పండ్ల భారం మోపుతుందని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14వ తేదీ నుండి మే 17వ తేదీ వరకు పాదయాత్రలు చేపడుతున్నామని వారు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ అవుతున్న ఇంకా ఇండ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రేషన్ కార్డులు అందరికీ అందించాలని కోరారు తెలంగాణ ప్రభుత్వ విధానాలు పేదలకు అనుకూలంగా ఉంటే వచ్చే ఎన్నికల్లో కలిసి పనిచేసే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బాలా కిషన్ గద్వాల పార్టీ కార్యదర్శి ఆంజనేయులు జిల్లా కార్యవర్గ సభ్యులు పి సురేష్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కండి: సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



బిజెపి మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేపట్టాలని సీపీఐ(ఎం) నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం కేంద్రంలో సీపీఐ(ఎం) కొల్లాపూర్ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బిజెపి మతోన్మాద విధానాల వ్యతిరేకంగా బస్సు యాత్రలను నిర్వహిస్తామన్నారు.బిజెపి అధికారంలోకి వచ్చినాక దళితులు మైనారిటీలు పేద ప్రజల పైన దాడి చేస్తూ రాజ్యాంగ హక్కులని హరిస్తున్నారని తెలిపారు. ఈ విధానాల వ్యతిరేకంగా సీపీఐ(ఎం) శ్రేణులు ప్రజల్ని చైతన్యం చేస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 15 నుంచి 30 వరకు కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 28వ తేదీ రోజు జిల్లా కేంద్రంలో బస్సు యాత్ర బహిరంగ సభ ఉంటుందన్నారు. 29న హైదరాబాద్ నడిబొడ్డున భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి శివ వర్మ, మండల కమిటీ సభ్యులు సలీం,నాయకులు భాస్కర్ నాయక్ ,ముంతాజ్ అలీ, మహమూద్, అశోక్, రామకృష్ణ, బత్తిని రాజు, సంజీవ్, బసవలింగం, సత్తి రెడ్డి, శీను, సాయి ప్రసాద్, సత్యం, లక్ష్మణ్‌లి పాల్గొన్నారు

ప్రజలకు గడ్డుకాలం

- ఎన్నికల్లో ప్రజలే సరైన తీర్పు చెబుతారు
- సమస్యల విషయంలో ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీయాలి
- కొల్లాపూర్ నుంచి పోటీ చేయడం ఖాయం :జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాయకులు వస్తుంటారు పోతుంటారు.గెలిచిన నాయకుడు ఏమేరకు అభివృద్ధి చేశాడన్నది ముఖ్యం.సీమాంధ్ర పాలకుల పాలనలో యావత్ తెలంగాణ నిర్లక్ష్యానికి గురికాబడింది. అందులో కొల్లాపూర్ మినహాయింపు ఏమికాదు. ప్రజల తీర్పు మేరకు గెలిచిన ఎమ్మెల్యే చేసిన చేసిన అభివృద్ధి ? . కళ్యాణలక్ష్మి, రైతుబంధు, బీమా వంటి పథకాలకు చెక్కులు ఇవ్వడం ఆయన ఘనత కాదు. అది విధానపరమైన నిర్ణయాల వల్ల ఎల్లప్పుడు ఉంటాయి. గెలిచిన తర్వాత ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలి. అనేక జీవోలు వచ్చినా..వాటిని ఎందుకు అమలు చేయడం లేదో ప్రజలు ప్రశ్నించాలి.

నవతెలంగాణ : కొల్లాపూర్ అభివృద్ధిపై మీ అభిప్రాయం ఏమిటి ?

జూపల్లి : కొల్లాపూర్ ప్రజలు నేడు గడ్డు పరిస్థితులు ఎదురుకుంటున్నారు. ప్రశ్నిస్తే...కేసులు పెట్టి బయపెడుతున్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన స్థానిక ప్రజాప్రతినిధులను సస్పెండ్ చేయిస్తున్నారు. కోర్టు చుట్టూ తిప్పుతున్నారు. నేను ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడు ఒక అడుగైనా ముందుకు పడటం లేదు. కెఎల్ఐ , మిషన్‌బగీరథ, వంటి భారీ ప్రాజెక్టుల పలితాలు నేడు ప్రజలు అనుభవిస్తున్నారు.

నవతెలంగాణ : స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి ఏమీ చేయలేదంటారా ?



జూపల్లి : రూ. 26 కోట్లను ప్రభుత్వం నుంచి ఎలా తెచ్చుకోవాలో ఆయనకు బాగా తెలుసు. ముఖ్యంగా కాంగ్రెస్ నుంచి గెలిచి ప్రజల విశ్వాసాన్ని తుంగలో తొక్కి నేటి బీఆర్ఎస్‌లో చేరాడు. తర్వాత మునుగోడు ఎన్నికల సమయంలో బీజేపీ ఎరతో రూ. 100 కోట్లకు ఎలా అమ్ముడు పోవాలో ఆయనకు బాగా తెలుసు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించే దాంట్లో ఆయన ఘనుడు. ఇవన్ని ప్రజలకు బాగా తెలుసు. ఒక వైపు తెలంగాణ ఉద్యమం జరుగుతుంటే మరో వైపు టీడీపీ, వైఎస్ఆర్ వంటి సమైక్య పార్టీలో ఉంటూ.. కాలక్షేపం చేశారు. మేము తెలంగాణ ఉద్యమంలో పనిచేస్తుంటే రాష్ట్రం కోసం ఆయన ఏనాడు పోరాటాలు చేయలేదు.రాష్ట్రం కోసం నేను పాదయాత్ర చేయడమే గాదు 15 రోజులు జైలుపాలయ్యాను.

నవతెలంగాణ : మీరు చేసిన అభివృద్ధి వివరిస్తారా ?

జూపల్లి : నేను ఎమ్మెల్యేగా ఐదు సార్లు గెలిచాను. ఒకసారి ఓడిపోయాను. ఎన్నికల్లో నేను ఎటువంటి హామీ ఇవ్వలేదు. అయినా.. చేసిన అభివృద్ధి ఏమిటో కొల్లాపూర్ ప్రజలకు తెలుసు. కెఎల్ఐ ద్వారా మొదట కేవలం 30 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చేవారు. నేను పాదయాత్ర చేసిన తర్వాత లక్షా30 వేల ఆయకట్టుకు సాగు నీరు వచ్చింది.నేను చేసిన పాదయాత్ర వల్ల ఉమ్మడి రాష్ట్ర రైతాంగానికి 12వందల కోట్ల విద్యుత్ బిల్లులు మాఫీ అయ్యాయి. నేటీ ఎమ్మెల్యే పెట్టిన పోయ్యి కట్టిన ఇంట్లో ఉంటున్నాడు. ఈ విషయం ఈ జిల్లా ప్రజలకే కాదు యావత్ రాష్ట్ర ప్రజలకు గుర్తు ఉంటుంది. నేను ఏనాడు డబ్బులకు కక్కుర్తియ పడలేదు. కొల్లాపూర్ ప్రజలను ఎమ్మెల్యేగా అడుగడుగునా..వంచిస్తు వచ్చారు. ముఖ్యంగా మోయినాబాద్ ఘటన ఈ ప్రాంత ప్రజలకు తీరని మచ్చలా మిగిలింది.

నవతెలంగాణ : ఎమ్మెల్యే వైఫల్యాలు ఏమిటి ?

జూపల్లి :100 పడకల ఆస్పత్రి నిర్మించడానికి 470 జీవో నం 2018లోవచ్చింది. కొల్లాపూర్ ఆడిటోరియం కోసం 142 జీవో 2018లో వచ్చింది. పంచాయితీ రాజ్‌గెస్ట్ హైజ్, రూరల్ డెవలప్‌మెంటు ట్రేనింగ్ సెంటర్, ఏనిమిది కమ్యూనిటీ హాల్స్, విజిటబుల్, మటన్ మార్కెట్, అంబేద్కర్ ఆడిటోరియం,సీసీ రోడ్లు, మినీ స్టేడియం ఇలా 36 జీవోలు వచ్చాయి. వీటిని పూర్తి చేయడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలం అయ్యారు. వీటిని పూర్తి చేయడానికి కొల్లాపూర్ ప్రజలు ఉద్యమ బాట పట్టాల్సిన అవసరముంది.

నవతెలంగాణ : మీరు ప్రజలకు ఇచ్చే సలహాలు సూచనలు ఏమిటి ?

జూపల్లి : అభివృద్ధి చెందుతున్న ఏ ప్రాంతంలోనైనా పూర్తి పరిష్కారం అనేది ఉండదు. ఎప్పటికప్పుడు కొత్త సమస్యలు సవాళ్లగా మారుతాయి. వాటిని పరిష్కారం చేయాల్సిన బాద్యత మన పాలకులదే. ముఖ్యంగా20 ఏళ్ల నాటి నాపాలన చూశారు. ఇప్పటి ఎమ్మెల్యే పనితనం చూస్తున్నారు. గతంలో చేసిన అభివృద్ధి పనులు మీ కల్లముందే ఉన్నాయి. ప్రజలు మరో సారి తప్పిదం చేయకుండా పారదర్శకంగా పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలి. అప్పుడే ప్రజల సమస్యలు సంపూర్ణంగా పరిష్కారమౌతాయి.

నవతెలంగాణ : మీరు వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారా ?

జూపల్లి : వచ్చే ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తాను. పార్టీ ఏదైనా నేను ప్రజల మద్య ఉన్న నాయకుడిని. ఎల్లప్పుడూ... ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కృషి చేస్తాను. మరో సారి విజయం సాధించడం ద్వారా కొల్లాపూర్‌కు మహార్దశను తీసుకొస్తాను. ఓడినా... గెలిచినా..చ మీ మద్యనే ఉంటా.



చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి బీ. రవికుమార్

నవతెలంగాణ - వనపర్తి

రాజ్యాంగం కల్పించిన మహిళా హక్కుల చట్టాలపై మహిళలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని వనపర్తి అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి బీ. రవికుమార్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు న్యాయమూర్తి బీ. రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు చదువుతోపాటు మహిళలకు ఉపయోగపడే చట్టాలపై అధ్యయనం చేయాలన్నారు. భరణం, వివాహం, విడాకులు, ఆస్తిహక్కు, గృహహింస చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు షాకీర్ హుస్సేన్, కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమావేశానికి తరలిన నాయకులు

ఆత్మకూరు : అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం ఆధ్వర్యంలో చండీఘర్‌లో జరిగే జాతీయ మహాసభలకు జిల్లా నాయకులు రాష్ట్రంలోని వివిధ నాయకులు బయలుదేరారు. శుక్ర,శనివారాల్లో (ఈనెల 4,5 తేదీల్లో) జరుగుతున్న జాతీయ మహాసభలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ భారతదేశంలోని ఫెడరల్ విధానాన్ని ,లౌకిక వాదాన్ని,అంతర్జాతీయంగా జరుగుతున్నదాడులకు వ్యతిరేకంగా పార్టీలకతీతంగా ప్రజలను చైతన్య పర్చేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు తరలివస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాంతి సంఘంఅధ్యక్షులు నరసింహశెట్టి, జిల్లాసహా కార్యదర్శి శివ తదితరులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

వీవీ ప్యాడ్స్ భద్రతను కట్టుదిట్టం చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి : ఎన్నికలకు సంబంధించిన వీవీ ప్యాడ్స్ భద్రతను కట్టుదిట్టం చేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం కలెక్టర్ ఈవీఎం గోదాంను తనిఖీ చేశారు. వీవీ ప్యాడ్స్‌లు భద్రపరిచే విష యంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు వచ్చిన 443 వీవీ ప్యాడ్స్‌ను వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఈవీఎం గోదాంలో భద్రపరిచారు. జిల్లా కలెక్టర్ ఉదయం ఈవీఎం గోదాంకు చేరుకొని, పెద్ద వాహనాల్లో వచ్చిన వీవీ ప్యాడ్స్ లను పరిశీలించి ఓపెన్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల సంఘం , ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ హైదరాబాదు ఆదేశానుసారం 443 వీవీ ప్యాడ్స్ నుహైదరాబాద్ ఈసీఐ ఎల్ నుంచి జిల్లాకు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ పద్మావతి, తాహసీల్దార్ రాజేందర్ గౌడ్,మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, అన్ని రాజకీయ పార్టీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు, మార్కెట్ కమిటీ చైర్మన్ పలుసా రమేష్ గౌడ్, సీపీఎం నాయకులు జబ్బార్, చెన్న రాములు,సీపీఐ రమేష్, టీడీపీ జమీల్, బీజేపీ రామ్మోహన్ పాల్గొన్నారు.

రాష్ట్ర కమిటీ సభ్యులుగా ..
జిల్లానుంచి ముగ్గురు ఎన్నిక



వనపర్తి : తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా వనపర్తి జిల్లా నుంచి ముగ్గురు ఎన్నికయ్యారు. మార్చి 1 2 3 తేదీల్లో మిర్యాలగూడలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కమిటీ సభ్యులుగా వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీకి ఎన్నికైన వారిలో వనపర్తి జిల్లా పానగల్ మండలం తెల్లరాళ్లపల్లి తండాకు చెందిన ఎంబాల్యా నాయక్, రేవల్లి మండలం కేశంపేట కొత్త తండా చెందిన హరిశంకర్, అమరచింత మండలం చంద్రు నాయక్‌తండాకు చెందిన వీ రవినాయక్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రకమిటీ అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాన్ని ఎండ గట్టేందుకు ఉద్యమాలను బలోపేతం చేస్తామన్నారు. జిల్లా పరిధిలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు.

పట్టుదలతో చదివితే విజయం తథ్యం



పానగల్ : పదో తరగతి విద్యార్థులు దృఢసంకల్పం, పట్టుదలతో చదివితే విజయం సాధించడం కష్టమేమికాదని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో హాజరై మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో శ్రమిస్తే అనుకున్న విజయాలను సాధించవచ్చున్నారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ శంకరయ్య, కాంప్లెక్స్ హెచ్‌ఎం విష్ణువర్ధన్ రెడ్డి,హెచ్ ఎం మంజుల, ఆర్పీలు, సీఆర్పీ గోవింద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన బీఆర్ఎస్



వీపనగండ్ల : న్నికల హామీలను బీఆర్ఎస్ పార్టీ విస్మరించిందని కాంగ్రెస్ పార్టీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి చింతలపల్లి జగదీశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ గడపగడపకు కార్యక్రమంలో భాగంగా మండలంలోని నాగర్ల బండ తండా తుంకుంట గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను వివరించారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో రాకముందు మూడు ఎకరాల భూ పంపిణీ , డబల్ బెడ్రూం ఇండ్లు, నిరుద్యోగ భృతి , ఇంటికో ఉద్యోగం అమలు చేస్తామన్న హామీ లను విస్మరించిందని అన్నారు.గిరిజన తండాలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ హయంలోనే రాష్ట్ర అభివృద్ధి జరిగి ందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని కోరారు . ఈ కార్యక్ర మంలో ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు పాము రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి



పానగల్ : రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పని భారం తగ్గించాలని కోరుతూ గ్రామ కార్యదర్శులు శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ పని ఒత్తిడితో మనస్థాపానికు గురై పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులకు గురవు తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యదర్శి ఎనిమిది గంటలకే గ్రామాల్లో ఉం డాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేయడంతో గ్రామా లకు చేరుకుంటున్నట్లు పేర్కొ న్నారు. గ్రామపంచాయతీ పనులు ఇంటి టాక్స్, నర్సరీ తో పాటు గ్రామాలు జరిగే ప్రతి అభివృద్ధి పనులను గ్రామ కార్యదర్శికి అప్పగించడంతో గ్రామ కార్యదర్శులు ప్రభుత్వం పెట్టే ఒత్తడి తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు గురిగై అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. పని భారాన్ని తగ్గించాలని పనుల్లో గ్రామ కార్యదర్శిని మిన హాయించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ - వనపర్తి

ప్రభుత్వఆసుపత్రి సిబ్బంది విధులు సక్ర మంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శనివారం వనపర్తి పట్టణ ంలోని ఎంసీహెచ్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చే శారు. ఆసుపత్రి సిబ్బంది వైద్యుల రిజిస్టర్ తనిఖీ చేసి విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపీ జనరల్ ప్రసూతి విభాగాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయని మందులు,ఆహారం సకాలంలో అందు తున్నాయా అని అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆసు పత్రి వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సేవలను సద్వినియోగం చేసుకోండి

- ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జీ శిరీష



కొత్తకోట : ఈ కోర్ట్ సేవలను పేద నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జీ శిరీష అన్నారు. శనివారం కొత్తకోట మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కోర్ట్ సేవల అవహగన కార్యక్రమానికి ఆమె ముఖ్యాతితులుగా హాజరై మాట్లాడుతూ గ్రామం, పట్టణంలో ఉండే పేద ప్రజలు మీ మీ సమస్యలను ఈ కోర్ట్ సేవ ద్వారా ఫిర్యాదు చేస్తే ఆ ఫిర్యాదులను ఈ కోర్ట్ న్యాయవాదులు మీ తరుపున కోర్టులో వాదించి న్యాయం చేస్తారని పేర్కొన్నారు. పేద ప్రజలకు ఈ కోర్ట్ సేవలు తెలియక లాయర్ల వేలకు వేలు ఫీజులు ఇస్తూ మోసపోతున్నారని అన్నారు. ఈ కోర్ట్ సేవలో ఎటువంటి ఖర్చులు లేకుండా ఉచితంగా మీకు న్యాయం జరుగుతుందని వివ రించారు. అనంతరం కొత్తకోట లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, మదనాపురం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను ఆత్మకూర్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరైన విద్యతో పాటు మంచి రుచికరమైన ఆహారం పరిశుభ్రమైన వసతి అందించాలని ప్రిన్సిపాల్‌లను, వంట చేసే సిబ్బందిని ఆదేశించారు. మదనపురం గురుకుల పాఠశాలలో వంట గదులు, స్నానాల గదులు, మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేవని ప్రిన్సిపాల్‌పై అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మాలతి మదనాపురం బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్, లోక్ అదాలత్ సిబ్బంది రూప, రాణి, విద్యవతి, నోటరీ రాములు యాదవ్, న్యాయవాదులు దినేష్ రెడ్డి, నాగవర్ధన్ రెడ్డి, శంకర్ సాగర్, తరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో యాభైఏడు రకాల పరీక్షలు

- పోస్టర్లను విడుదల చేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు



నవ తెలంగాణ - వనపర్తి

తెలంగాణలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో 57 రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి శంకర్ తెలిపారు. శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ విడుదల చేసిన పలు రకాల పోస్టర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ పాలియేటివ్ హెయిర్ కేసులను ఇకపై ప్రభుత్వ ఆసుపత్రిలోనే పరిష్కరిస్తామన్నారు. మానసిక ఆరోగ్య రక్షణ కోసం, వయోవృద్ధులకు సేవలు అందించనున్నట్లు తెలిపారు. ప్రశాంతమైన జీవన విధానాన్ని పొందేందుకు, సమతుల ఆహారం తీసుకోవడం, శరీరానికి అవసరమైన నిద్రకు ఒకరిని ఉంచడం వంటి వాటిపై ఆస్పత్రిలో అవగాహన కల్పిస్తామన్నారు.మద్యపానం ధూమపానానికి దూరంగా ఉండాలని సూచించారు. ఛాతిలో నొప్పి, గుండె దడ, శ్వాస వేగంగా తీసుకోవడం వంటి లక్షణాలు ఉంటే గుండెకు సంబంధించిన వ్యాధులు రావచ్చని, వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. సమాజంలో కొన్నిచోట్ల వివక్షకు గురవుతున్న ఆడపిల్లల సంరక్షణ కోసం ఆడపిల్లను రక్షిద్దాం.. చదివిద్దాం అనే నినాదంతో ఆదరిస్తామని పేర్కొన్నారు. లింగ నిర్ధారణ పరీక్ష చేసిన వారికి చేయించుకున్న వారికి అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల చైల్డ్ శిక్ష లేదా రూ. 50,000 జరిమానా విధించేలా చూస్తామని తెలిపారు. తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమృతం లాంటిదని, అధిక రక్తపోటు 140/90, మధుమేహం 125/200 లోపు ఉండేలా చూసుకోవాలని జిల్లా ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఇలాంటి 57 రకాల వ్యాధులపై జిల్లా ప్రజలు, రోగులకు ప్రభుత్వ దావకణలో అవగాహన కల్పిస్తూ సేవలందిస్తారని డీఎంహెచ్ ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డాక్టర్ సాయినాథ్ రెడ్డి, టీపీ లెప్రసీ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి చేయూత



చిన్నంబావి : మండలంలోని కొప్పునూరు గ్రామ పేద విద్యార్థినికి బీ ఎస్సీ నర్సింగ్ చదువుకోవడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న జెడ్పీటీసీ కేసిరెడ్డి వెంకట్రామమ్మ చిన్నారెడ్డి చదువులను కొనసాగించుటకై ఆర్థిక సహాయం చేస్తూ కొండంత ధై ర్యాన్ని నింపిన ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చిన వెంకటరామమ్మకు విద్యార్థి మేఘమాల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొప్పునూరు గ్రామంలో (కీ "శే కత్తి బొందమ్మ నరసింహ)తల్లి తండ్రిని కోల్పోయి దిక్కుతోచని పరిస్థితుల్లో, ఉన్న ఇద్దరు అమ్మాయిలను చిన్నంబావి మండల జెడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణ చిన్నారెడ్డి ఆ కుటుంబానికి బాసటగా నిలిచి మీకు మేమున్నామంటూ ఆ కుటుంబానికి సహ కారంగా ఉంటూ ఇదే కుటుంబంలోని బుద్ధిమద్యంలేని ఒకరిని హైదరాబాదు చిల్డ్రన్ కేర్ చైల్డ్ స్వచ్ఛంద సంస్థ వారి సన్నిధిలో ఉంచారు. విద్యార్థిని మేఘమాల ఆర్థిక ఇబ్బందులతో చదువుకోలేని పరిస్థితిలో బాసటగా స్థానిక జెడ్పీటీసీ ఏది ఏమైనా పూర్తిస్థాయిలో చదువు కొనసాగించుటకు బీఎస్సీ నర్సింగ్ లో చదువుకొనుటకు ఎ మ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని సంప్రదించి ఎమ్మెల్యే ఆర్థిక సహకారంతో మేఘ మాల బీఎస్సీ నర్సింగ్ చదువు పూర్తిస్థాయిలో కొనసాగే విధంగా ఏర్పాట్లు చేయి ం చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీతో పాటు ఎంపీటీసీ తగరం లక్ష్మి కూరుమయ్య, ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్, సీనియర్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పార్టీ ప్రెసిడెంట్ డేగ శేకర్ యాదవ్, కోఆప్షన్ ఖాజా పాషా,ప్రధాన కార్యదర్శి తలారి వెంక టేశ్వర్లు, సీనియర్ యువ నాయకులు రామకృష్ణ ఆర్యే , సింగరిగళ్ళ బ్రహ్మం,వడ్డేమాన్ శాలయ్యా, దొడ్ల శ్రీధర్ రెడ్డి, కత్తి కురుమూర్తి, కత్తి నారాయణ, ఆటో కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



వనపర్తి : జిల్లా కేంద్రంలోని పీఎస్ బాలికల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. రోజు పాఠాలు వినే విద్యార్థులు పాఠ్యాంశాలను బోధించడంతో నూతన అనుభూతికి, ఉత్తేజానికి గురయ్యారని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించుకున్న ఈ వేడుకల్లో ఎంఈఓ శ్రీనివాసులు గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల బోధనను పరిశీలించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు స్వయం పరిపాలన దినోత్సవం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.వైజ్ఞానిక ప్రదర్శనలు కూడా చేపట్టాలని సూచించారు.పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఎంఈఓగా రిషి,పాఠశాల హెచ్‌ఎంగా లక్ష్మీసాయి, ఉపా ధ్యాయులుగా గాయత్రి, ధరణి, ఉషశ్విని, లింగమేశ్వర్, సాయి కృష్ణ, శ్రావణి, శ్రీవల్లి, నీరజ, వివేకానంద, మోహన్ గాంధీ, శ్రావిక, హిమబిందు, లోకేష్, రాజేశ్వరి తదితరులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయులు జె.శివలీల, మీనా కుమారి, శారద, బాలమియలు గైడుగా వ్యవహరించారు. అనంతరం ఉపాధ్యాయులైన విద్యార్థులకు హెచ్‌ఎం సువర్ణ, శివ లీల బహుమతులు ప్రదానం చేశారు.

సీఐపై చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాజ్యాల యుగంధర్‌గౌడ్



వనపర్తి రూరల్ : శివయాదవ్‌ను చితకబాధి అక్రమంగా కేసు నమోదు చేసి జైలుకు పంపిన సీఐపై రౌడీషీట్ ఓపెన్ చేయాలని తెలంగాణ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాజ్యాల యుగంధర్‌గౌడ్, గొల్లవెంకటయ్య, నందిమల్ల అశోక్, నారాయణలు డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని వెంకటయ్య ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని అన్నారు. ప్రశ్నించే గొంతుకలను ఫిర్యాదులు లేకుండానే పోలీసులు అరెస్టులు చేస్తున్నరని వాపోయారు. కొత్తకోట సీఐ శ్రీనివాస్‌రెడ్డిపై ఫిర్యాదు చేసి ఎనిమిది రోజులు దాటినా ఇంతవరకు ఆయనపై ఎందుకు కేసు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. కేవలం వాట్సాప్ గ్రూప్‌లో వచ్చిన వీడియోను వేరే గ్రూపులో పోస్ట్ చేసినందుకే ఎలాంటి ఫిర్యాదు లేకుండానే పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లి విచక్షణారహితంగా పోలీసులు కొట్టారని పేర్కొన్నారు. బాధితుడి శివ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదును ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ఉన్నది సామాన్య ప్రజానీకానికి న్యాయం చేయడానికా లేక నాయకులు చెప్పినట్లు వినడానికా అని ప్రశ్నించారు. మెజారిటీ ప్రజలైన బీసీ వర్గాల నుంచి ఓట్లు వేయించుకొని గెలిచి మంత్రి పదవీ పొంది నేడు అదే బీసీలను రాజకీయంగా అణచివేస్తూ, తప్పుడు కేసులు బనాయిచడమేంటని మండిపడ్డారు. మాజీ జెడ్పీటీసీ గొల్ల వెంకటయ్యపై, ప్రజల తరపున ప్రశ్నిస్తున్న తెలుగు సామాజిక వర్గానికి చెందిన నందిమల్ల అశోక్‌పై, ఇప్పుడు తెలంగాణ ఉద్యమకారుడు, యాదవ సామాజిక వర్గానికి చెందిన శివయాదవ్‌పై అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఖాకీ డ్రెస్ వేసుకుని రౌడీలా వ్యవహరించిన కొత్తకోట సీఐపై చర్యలు తీసుకోవాలని పెద్దమందడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, డీఎస్పీ, ఎస్పీ, డీజీపీకి ఫిర్యాదు చేసినా ఆయనపై చర్యలు చేపట్టకపోవడంలో అంతరార్థం ఏమిటో ప్రజలు గమనిస్తున్నారన్నారు. కొత్తకోట సీఐని మూడు రోజుల్లోగా సస్పెండ్ చేసి, ఆయనపై కేసు నమోదు చేయాలని, లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి వనపర్తి జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున ధర్నా చేపట్టి, కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో , మాజీ ఎంపీపీ పద్మమ్మ, బీసీ పొలిటికల్ జేఏసీ కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, బాధితుడు శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి శస్త్రచికిత్స

వనపర్తి : రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చిన్న శస్త్రచికిత్స చేయించుకున్నారని, వారం రోజుల పాటు మంత్రి ప్రత్యక్షంగా, ఫోన్ లో ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని బీఆర్ఎస్ మీడియా సెల్ తాలూకా కన్వీనర్‌నందిమల్ల శ్యామ్ కుమార్ శనివారం తెలిపారు. వనపర్తి నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు గమనించాలని కోరారు. మంత్రి ఆరోగ్యం విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. అప్పటి వరకు ఎవరికి ఏ సమస్య ఉన్నా వనపర్తి, హైదరాబాద్ మంత్రి పేషీలలో అధికారులను సంప్రదించాలన్నారు.

మాణిక్‌రెడ్డిని గెలిపించండి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుర్గా భవానీ



పెబ్బేరు : మార్చ్ 13 న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల సమస్యలపై అవగాహన ఉండి చట్టసభల్లో ఉపాధ్యాయుల పక్షాన నిలబడగలిగే వ్యక్తి పాపన్నగారి మాణిక్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తిని చట్టసభల్లోకి పంపాలని కోరుతూ టీఎస్ యూటీఎఫ్ మహిళా విభాగం వివిధ పాఠశాలల సందర్శనలో భాగంగా శనివారం పెబ్బేరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల పెబ్బేరు బాలురు, బాలికల పాఠశాల కేజీబీవీ, గురుకుల పాఠశాలలను సందర్శించి మాట్లాడుతూ ప్రస్తుతం ఉపాధ్యాయులు పొందుతున్న అనేక ప్రయోజనాలు ఉమ్మడి పోరాటాల ఫలితంగా సాధించినవేనని పేర్కొన్నారు.ఉపాధ్యాయుల సమస్యల పైన నిరంతరం ఆందోళన పోరాటాలు చేస్తూ ఉపాధ్యాయుల పక్షాన చట్టసభల సాక్షిగా మన వాణిని వినిపించ గలిగే అవకాశం ఉపాధ్యాయులకు ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని టీఎస్ యూటీఎఫ్ బలపరిచిన పీ. మాణిక్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి, జిల్లా కార్యదర్శులు ఆరుణ, రామ చంద్రమ్మ , వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, తిమ్మప్ప, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కురుమన్న, నరసింహ నాయకులు మల్లికార్జున్, బీసన్న, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

ప్రేరణ తరగతులను సద్వినియోగం చేసుకోండి : ఎంఈఓ



కొత్తకోట :విద్యార్థులు ప్రేరణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి కృష్ణయ్య సూచించారు. శనివారం కొత్తకోట మండలం పాలెం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఆయన ము ఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు..ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థు లకు ప్రేరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కోర్స్ నిర్వాహకురాలు విద్యావతి వివిధ సబ్జెక్టుల్లో అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే వివిధ పాఠశా లల విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించి మనోధైర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ సంవత్సరంలో నూతన ప్రశ్నాపత్రంపై అవగాహన చేయడం, వెనుకబడినవిద్యార్థులు ఎలాపాస్ కావాలి అనే అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, అమృత్ రాజ్, సుర సత్యనారాయణ, దేవని ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌టీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మహేష్



వనపర్తి : వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మహేష్‌ను నియమించినట్లు వైఎస్సార్ టీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వనపర్తి జిల్లాఅధ్యక్షులు లింగారెడ్డి జస్వంత్‌రెడ్డి ఆదేశాల మేరకు.. వనపర్తి జిల్లా కేంద్రంలో పెద్దమందడి మండలం కామరెడ్డిపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది తలకొండపల్లి మహేష్‌కు నియామక పత్రం అందజేసినట్టు తెలిపారు. వనపర్తి టౌన్న, వనపర్తి మండలానికి చెందిన ముమ్మడి చాణక్య ను వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులుగా నియామక పత్రాన్ని జిల్లా యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి సతీశ్ కుమార్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి టీ. పరమేష్, నందిమల్ల బాలరాజ్, జిల్లా నాయకులు, వేదాంతు, జయ కృష్ణ, కే తేజ నాయుడు పాల్గొన్నారు.

మారెమ్మ కుంట భూమిని కాపాడాలని వినతి

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని మారెమ్మ కుంటలో ఉన్న సర్వే నెంబర్10 63/10 64లో గల ప్రభుత్వ భూమి అక్రమానికి గురవుతున్నదని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు జీటీ శ్యామ్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇన్వార్డులో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని సర్వే చేపట్టి చుట్టూ కంచె ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. జనవరిలో వనపర్తి తాహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశామని ఇంతవరకు దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆ భూమిపై చర్యలు తీసుకుని కంచె ఏర్పాటు చే యాలని కోరారు .

కొత్తకోటలో న్యాయసేవ కేంద్రం

కొత్తకోట : పేదలు, మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు కానాయపల్లికి చెం దిన న్యాయవాది శంకర్‌ను కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో ప్యానల్ లాయర్‌గా నియమి ంచినట్లు ఆత్మకూరు సివిల్ జడ్జీ శిరీష తెలిపారు. శనివారం కొత్తకోటలో ఏర్పాటు చేసిన సమావే శంలో పాల్గొని పేదలు మహిళలు తమ సమస్యలపై కోర్టుకు వెళ్లే ముందు న్యాయపరమైన సలహాల కొరకు న్యాయవాది శంకర్‌ను సంప్రదించవచ్చుని పేర్కొన్నారు. ఇటీవల వచ్చిన నూతన చట్టాలపై కూడా ప్రజలకు అవగాహన అవసరమని ఆమె సూచిం చారు.అనంతరం ప్యానల్ లాయర్ శంకర్‌సాగర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు పరీక్షల ఒత్తిడికి గురికావద్దు: కలెక్టర్

నవతెలంగాణ- కందనూలు



విద్యార్థులు పరీక్షలను ఆస్వాదిస్తూ రాయాలి తప్ప ఒత్తిడికి గురికావద్దని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ నేడొక ప్రకటనలో కోరారు. విద్యార్థులకు పరీక్షల సీజన్ ప్రారంభమవుతుందని, ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 15 నుండి పదవ తరగతి పరీక్షలు ఏప్రిల్ 3వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. పరీక్షల సమయంలో విద్యార్థులు అనవసర భయం ఆందోళ నలకు గురి కావడం వల్ల పరీక్షలు సరిగ్గా రాయలేరన్నారు. అందువల్ల విద్యార్థులు ఎట్టి పరిస్థితిలోనూ ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత మనస్తత్వం తో పరీక్షలు రాయాలని అప్పుడే మంచి ఫలితాలు సాధిస్తారని సూచించారు. జిల్లా యంత్రాంగం తరపున పరీక్షల సమయంలో విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు రూట్ వారిగా బస్సు, తాగు నీరు, మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స, శానిటేషన్ వంటి అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఉజ్వల శివ, ఎంపీటీసీ వెంకట స్వాములు గ్రామస్తులు సూచించారు. శనివారం మండల పరిధిలోని కల్వకోలు గ్రామంలో గ్రామ సర్పంచ్ ఉజ్వల శివ, ఎంపీటీసీ వెంకట స్వాములు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవుని అంగాలలో కళ్ళు అనేవి ముఖ్యమని, అందుకోసమే సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని రెండో విడతగా పేద ప్రజల కోసం ప్రవేశపెట్టారని, ఇట్టి సదా అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు ప్రజలను కోరారు. అలాగే ఈ కంటి వెలుగు కార్యక్రమంలో కంటిచూపు పరీక్షలు, ఆపరేషన్ కు సంబంధించిన పరీక్షలు, కంటికి అద్దాలను ఉచితంగా ఇస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బంగ్రోత్ శ్రీనివాసులు, సింగిల్ విండో డైరెక్టర్ రాము యాదవ్, ఉప్పరి శ్రీను, ధర్మారెడ్డి ,విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని జొన్నల బొగుడ గ్రామానికి చెందిన రాత్లావత్ రామచంద్రనాయక్ గత కొంత కాలంగా అనారోగ్యానికి గురియై ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్నారు. విషయాన్ని రవి నాయక్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళాగా వెంటనే స్పందించి మెరుగైన వైద్యం కోసం 47 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేయించారు. ఆయన ఆదేశాల మేరకు హర్షన్న తాలూకా నాయకులు రవి నాయక్ బాధ్య కుటుంబానికి అందజేశారు.తమ పరిస్థితిని అర్థం చేసుకొని సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి ,అందుకు సహక రించిన గ్రామస్తుడైన రవి నాయక్ కు కుటుంబ సభ్యులక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఆరోగ్యంపై ఉపాధ్యాయులకు శిక్షణ

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలో కృషి విజ్ఞాన కేంద్రం పాలెం వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఆవిష్కార్ వారోత్సవం లో భాగంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు నేల ఆరోగ్యంపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి పాల్గొని వారోత్సవాల ముఖ్య ఉద్దేశం, చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించారు డాక్టర్ టి ప్రభాకర్ రెడ్డి కేఏపీస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాట్లాడుతూ నేల సారం నేల ఆరోగ్యం దెబ్బ తినడానికి గల కారణాలు వివరిస్తూ నేల ఆరోగ్యం పెంచడానికి చేయవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. డాక్టర్ విజయలక్ష్మి మృతిక శాస్త్రవేత్త భూసార పరీక్షల ఆవశ్యకత మరియు భూసార పరీక్షల ఆధారిత ఎరువుల యాజమాన్యం గురించి వివరిస్తూ పరీక్ష విధానాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో 60 మంది నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు

కుల వృత్తుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ- తెలకపల్లి

తెలంగాణ రాష్ట్రంలో కుల వృత్తుల, కుల సంఘాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పెద్దపీట వేసిందని నాగర్‌కేర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సమితికి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నిధుల నుండి నూతన కమిటీ హాల్ భవన నిర్మాణానికి 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సమితి సభ్యులకు ఐదు లక్షల రూపాయల ప్రొసీడింగ్ లెటర్ ను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ హనుమంతరావు, ఎంపీపీ కొమ్ము మధు, టీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి ఎంపీటీసీ రెడ్డపాకుల రమేష్ సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య,ఉపసర్పంచ్ ఆర్ కృష్ణయ్య రైతుబంధు అధ్యక్షుడు జి మాధవరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తుమ్మ శివ కొమ్ము శీను బంగారయ్య, నాయి బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు వెంకటేష్, రవి, మల్లేష్, వెంకటేష్, శివ,నరేష్, రామకృష్ణ, శేఖర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

' స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందజేయాలి '

నవతెలంగాణ- తెలకపల్లి



ఈనెల 15లోగా మిగిలిపోయిన స్వయం సహాయక మహిళా సంఘాలకు 10కోట్ల రూపాయల రుణాలను అందజేయాలని అడిషనల్ డిఆర్‌డిఓ లక్ష్మీనారాయణ అన్నారు శనివారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనం యందు కమ్యూనిటీ బేస్ రికవరీ మెకానిజం బ్యాంక్ ఆఫ్ బరోడా తెలకపల్లి బ్రాంచ్ కు సంబంధించిన సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ సంబంధించిన మండల్ టార్గెట్ 573 స్వయం సహాయక సంఘాలకు 34 కోట్లు టార్గెట్ ఉన్నది ఇప్పటివరకు 245 స్వయం సహాయక సంఘాలకు 24 కోట్లు ఇచ్చామని ఇంకా 10 కోట్లు రూపాయలు 328 స్వయం సహాయక సంఘాలకు రుణాలు మార్చి 15 తారీకు లోపల ఇప్పించాలని సూచించారు. తీసుకున్న రుణాలను సరైన సమయంలో చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం అరుణాదేవి, బ్యాంక్ మేనేజర్ ఉదయ్ కుమార్, ఏటీఎస్ నిరంజన్, సీసీలు రాము, నిరంజన్, వివో ఏలు కాజాజీ, విజయ. ఫర్హాద్ బేగం,గిరిజ నీలమ్మ ,బాబు, రాము, రజిత ,భాగ్యలక్ష్మి , రేణుక, నాగేష్ ,వెంకటమ్మ ,శివ, పాల్గొన్నారు.

నేడు గురుకుల పాఠశాలలో సిఓఈ పరీక్షలు

నవ తెలంగాణ- పెద్ద కొత్తపల్లి

మండల కేంద్రంలోని తెలంగాణ కస్తూరిబా సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో సిఓఈ పరీక్షలు 05-03-2023 రోజు ఆదివారం నిర్వహి స్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అకుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 9 గంటల లోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, రైటింగ్ ప్యాడ్లు, హాల్ టికెట్లు, ఆధార్ కార్డు, బ్లూ బ్లాక్ బాల్ పెన్షన్ ,వాటర్ బాటిల్లను, మాస్కులు ధరించి రావాలన్నారు.

చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన

నవతెలంగాణ - తిమ్మాజీపేట

వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే చిరుధాన్యాలు ప్రతి ఒక్కరు ఆహారంలో భాగంగా చేసుకోవాలని గ్రామస్తులకు రావేప్ విద్యార్థులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మండలంలోని అవంచ గ్రామంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు గ్రామస్తులకు చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అలాగే ఆరోగ్య కేంద్రం వద్ద డైట్ కౌన్సిలింగ్ సెంటర్ అలాగే, ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్, సమాచార కేంద్రం ప్రారంభించారు. అనంతరం రాగి లడ్డు జొన్న మురుకు కొర్రల కిచిడి వంటి వివిధ రకాల చిరుధాన్యాల వంటకాలు గ్రామ మహిళలకు ప్రదర్శించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అజయ్ కుమార్ రావేప్ విద్యార్థులు సౌజన్య అనురాధ పావని రమ్య నిహారిక రిజ్వాన లావణ్య సాత్విక స్నేహ ఏఇఓ సాయిరాం హార్టికల్చర్ శాస్త్రవేత్త ఆదిశంకర్ అంగన్వాడి టీచర్లు, వార్డు సభ్యులు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చెంచు కుటుంబాలకు నిత్యావసర సరకులు అందజేత



అచ్చంపేట రూరల్ : వరుస అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో ప్రాణాలతో బయటపడి నిలువ నీడ లేని అడవి బిడ్డల చెంచు లను నాగర్‌కర్నూల్ జిల్లా రెడ్‌క్రాస్ సభ్యులు ఆదుకోవడం జరిగిందని జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కే. సుధాకర్ లాల్ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా, లింగాల మండల పరిధిలోని నల్లమల లోతట్టు ప్రాంతమైన రాంపూర్ పెంటలో శుక్రవారం ఉదయం ఆకస్మా త్తుగా చెలరేగిన మంటలలో సర్వస్వం అగ్నికి ఆహుత్కై నిలువనీడ లేని చెంచు కుటుంబాలకు రెడ్‌క్రాస్ సొసైటీ తరపున నిత్యావసర సరకులు, కూరగాయలు, దుప్పట్లు మొదలగు వాటిని అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్ర మంలో జిల్లా సెక్రెటరీ రమేష్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీధర్, రెడ్‌క్రాస్ సభ్యులు అశోక్ ప్రసాద్, లోక్యనాయక్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్



నవ తెలంగాణ- కంద నూలు

పదవ తరగతి పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను చేసి పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం నాగర్ కర్నూలు కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్ తో కలిసి పదోవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన కలెక్టర్ సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో జిల్లాలో 61 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో ఏ క్యాటగిరిలో 46 పరీక్ష కేంద్రాలు, బి కేటగిరిలో 9 పరీక్ష కేంద్రాలు సి కేటగిరిలో 6 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా 295 పాఠశాలల నుండి 10,650 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, అందులో 78 మంది విద్యార్థులు ఇదివరకే పరీక్షల్లో తప్పిన ప్రైవేటుగా పరీక్షలకు హాజరుకానున్నట్లు, రెగ్యులర్ విద్యార్థులు 10,572 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు కలెక్టర్ కు వివరించారు. ఏప్రిల్ 3వ తేదీ నుండి ఏప్రిల్ 13వ తేదీ వరకు జరగనున్న పదోవ తరగతి పరీక్షలు ఉదయం 9:30 గంటలనుండి మధ్యాహ్నం 12:30గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కు విద్యాధికారి వివరించారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షిస్తుందన్నారు. 12 పోలీస్ స్టేషన్ పరిధిలో 18 రూట్ లకు పోలీస్ శాఖ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా సిబ్బందితో ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు అందించడం, జవాబుపత్రాలు ప్యాకింగ్ పటిష్టంగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్నపత్రాలను ఓపెన్ చేసి పరీక్షలను చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్, విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, డీపీఓ కృష్ణ, డీపీఆర్ఓ సీతారాం, ఆర్డీవో ఎర్రి స్వామి, పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, ఆర్టీసీ డిఎం ధరమ్ సింగ్, డీఎస్పీ మోహన్, విద్యుత్, పంచాయతీ, పోస్టల్ సూపర్డెంట్, పోలీస్ వైద్యశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీ ప్యాట్‌ల భద్రతకు పకడ్బందీ చర్యలు

నవ తెలంగాణ - కందనూలు

జిల్లాలో ఈవీఎం, వీవీ ప్యాట్‌ల భద్రతకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం, వీవీ ప్యాట్‌లను భద్రపరిచే గోదాంను కలెక్టర్ పరిశీలించారు. హైదరాబాద్ ఈసీఐఎల్ నుండి జిల్లాకు నూతనంగా వచ్చిన 1209 వీవీ ప్యాట్లను బార్కోడింగ్ ఆధారంగా స్కానింగ్ నిర్వహించే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. వీవీ ప్యాట్ల స్కానింగ్ ను ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని రెవిన్యూ సిబ్బందికి కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీ ప్యాట్‌ల భద్రతకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. గోదాం పరిసరాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండాలని అధికారులకు సూచనలు చేశారు. సీసీ కెమెరాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని భద్రతపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయనవెంట జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, ఎన్నికల డీటీ రవి కిరణ్, కరుణాకర్, ఎన్నికల డిటి సంబంధిత అధికారులు ఉన్నారు.



పద్మశాలీల సమస్యలను పరిష్కరిస్తా: ఎమ్మెల్యే

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు హామీ ఇచ్చారు. శనివారం జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ప్రచార కార్యదర్శి, పద్మశాలి మహిళ సంఘం అధ్యక్షురాలు దాసపత్రి శకుంతల జన్మదిన వేడుకలను అచ్చంపేట పట్టణములోని భక్త మార్కండేయ ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే



డాక్టర్ గువ్వల బాలరాజు దాసపత్రి శకుం తలకు శాలువా కప్పి సన్మానించి, కేక్ కట్ చేయించారు.అనంతరం ఆయన మాట్లా డుతూ పద్మశాలీల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ నర్సింహ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పులిజాల రమేష్, పద్మశాలి ప్రతినిధులు పులిజాల శ్రీనివాసులు, కోట కిషోర్, మ్యాకల సత్యనారాయణ, గంజి సుధాకర్, చిలువేరు ధనరాజ్, గుర్రం మల్లికార్జున్, సాహితీ, నిర్మల,పద్మ తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిదో వార్డు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే గువ్వల

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

పట్టణంలోని తొమ్మిదవ వార్డు శ్రీనగర్ కాలనీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి మొదటగా సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలకు 70 లక్షల రూపాయలతో నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు ప్రకటించారు. శనివారం 9వ వార్డు పరిధిలోని శ్రీనగర్ కాలనీలో పర్యటించారు. కాలనీకి చెందిన శివశంకర్ - అలేఖ్య దంపతుల స్వగృహం నందు కాలనీవాసులతో సమావేశం నిర్వహించి కాలనీ వాసుల సమస్యలను పరిష్కరించడంతోపాటు 9వ వార్డుపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తెలిపారు. శ్రీనగర్ కాలనీలో సిసి రోడ్లు, పార్కు నిర్మాణం,



కాలనీలో సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాల నిర్వహణ కోసం స్థలం కేటాయించి, షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కాలనీ వాసులు ఎమ్మెల్యేని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ వార్డులో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు ఇప్పటికే 70 లక్షలు తన నిధుల నుంచి మంజూరు చేశానని తొందరలోనే పనులు ప్రారంభించనునట్లు తెలిపారు. శ్రీనగర్ కాలనీవాసుల కోరిక మేరకు సీసీ రోడ్ల నిర్మాణంపై దృష్టి సాధించడంతోపాటు కాలనీవాసుల కోసం షెడ్డు నిర్మాణానికి 15 లక్షలు నిధులు కేటాయిస్తానని ప్రకటించారు. 9వ వార్డులో అభివృద్ధి పనులు క్రమంగా పూర్తి చేయించే విధంగా కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. త్వరతగతిన అచ్చంపేట మున్సిపల్ అభివృద్ధికి సంబంధించి మాస్టర్ ప్లాన్ నివేదిక తయారు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం కాలనీలో పార్క్ స్థలం, షెడ్డు నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ నరసింహగౌడ్, శ్రీనగర్‌కాలనీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, ఆనంద్ గౌడ్, నాగరాజు, రాం భూపాల్, ధర్మవీర్, లక్ష్మారెడ్డి, శివశంకర్, మద్దిలేటి, పాష, శ్రీనివాసులు, కౌన్సిలర్ రమేష్ రావు, గద్దం రమేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పులిజాల రమేష్,ప్రధాన కార్యదర్శి వెంకటేష్, గోపాల్ నాయక్, హుస్సేన్, ఖలీల్, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'రైతులకు ఏక కాలంలో లక్ష రుణమాఫీ చేయాలి '



నవ తెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో శనివారం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లా కేంద్రలో కౌలు రైతులు చాలా ఉన్నారన్నారు. వారు ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తుచేశారు. ప్రభుత్వం కౌలు రైతులను అని విధాలుగా ఆదుకోవాలని, వారికీ ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు ఇచ్చి రైతు బీమా, రైతు బంధు వొచ్చే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా రైతులకు సకాలంలో రుణమాఫీ చేయాలన్నారు. అదేవిధంగా బీజేపీ అలంపిస్తున్న రైతంగా చట్టాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు పార్లమెంటు (ఢిల్లీ)ముట్టడి ఉంటుంది ఈ సందర్భంగా రైతన్న లు అధిక సంఖ్యలో పాల్గొని పార్లమెంట్ ముట్టడి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు దేశ్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ మాలిక్, వెంకటేష్, బాలరాజు,శివ శంకర్ పాల్గొన్నారు

టీజీవో టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ రూపొందించిన 2023 సంవత్సర టేబుల్ క్యాలెండర్ ను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా టీజీఓ పక్షాన జిల్లా అధికారులు గజిటెడ్ అధికారుల సౌలభ్యం కొరకు , సంఘ కార్యక్రమాల నిర్వహణ కొరకు జిల్లా కేంద్రంలో ఒక ఎకరా స్థలాన్ని కేటాయించవలసిందిగా టీజీఓ నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ పక్షాన కలెక్టర్ కి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. జిల్లా కలెక్టర్ఈ విషయమై సానుకూలంగా స్పందించారని టీజీవో జిల్లా అధ్యక్షులు పి. రాజశేఖర్ రావు ప్రధాన కార్యదర్శి భగవేణి నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పి రాజు గౌడ్ అసోసియేట్ ప్రెసిడెంట్ పి. సంజీవ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎర్రి స్వామి, ఉపాధ్యక్షులు ఎండి ఖాజా, వి.తిరుపతయ్య, పి. సీతారాం, సంయుక్త కార్యదర్శులు భరత్ కుమార్ ,జి .శ్రీనివాసులు, లలిత, తిరుపతయ్య పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో శనివారం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించామని పాఠశాల ప్రధానో పాధ్యాయులు మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ రాధికా రెడ్డి,ఎస్ఎంసి చైర్మన్ బి బొందయ్య ఉపాధ్యా యులు టి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

తెలకపల్లి : విద్య తోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తీసుకురావాలని సమాజ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని జి హెచ్ఎం రాజశేఖర్ రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని కార్ వంగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థి ఉపాధ్యాయులు అధికారులు గా విధులు నిర్వహించి తోటి విద్యార్థులకు బోధన చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన



సభలో చక్కగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు మొత్తం 35 మంది విద్యార్థులు బాధ్యతలు నిర్వహించారు విద్యార్థి కలెక్టర్గా శ్రీ హర్షిత, డిఈఓ గా హేమలత, ప్రధానోపాధ్యాయురాలు గా గీతాంజలి బాధ్యత నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం రాజశేఖర్ రావు తో పాటు ఎస్ఎంసి చైర్మన్ కాశన్న పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

తాడూరు : తాడూరు మండల పరిధిలో గోవిందాయ పల్లి ప్రాథమికోన్నత పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గా సునిత జిల్లా విద్యాధికారిగా చరణ్ మండల విద్యాధికారిగా పూజ స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్‌గా నాగజ్యోతి , పాఠశాల ప్రధానో పాధ్యాయులుగా చైతన్య మొత్తం 24 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు గా తమ విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పాఠశాల చైర్మన్, వైస్ చైర్మన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకట్రామరెడ్డి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

పెద్దకొత్తపల్లి :మండల పరిధిలోని యాపట్ల గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు షకీర్ పాష ,ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ గా రాజేశ్వరి, జిల్లా విద్యాధికారిగా చందు, మండల విద్యాధికారిగా కరుణాకర్, ప్రధానోపాధ్యాయులుగా రాజేశ్వరి, వ్యవహరి ంచారని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా అయ్యి విద్యార్థులకు చక్కగా విద్యాబోధన చేశారని, వీరికి ప్రోత్సాహక బహు మతులను అందజేశారు. ఈకార్యక్రమం లోఉపాధ్యాయులు ప్రవీణ్ ,నరేష్, మంజుల ,సుధాకర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న యాదవుల కుల దైవం పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణం కోసం గతంలో టీఆర్ఎస్ రాష్ట నాయకులు సంజీవ్ యాదవ్, జియగుడా కమేల యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ లు సంయుక్తంగా సిమెంట్ బస్తాలు విరాళం ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఆలయ నిర్మాణానికి కావలసిన సిమెంట్ బస్తాల కొరకు సంజీవ్ యాదవ్ , జంగయ్య యాదవ్ లు రూ. 1.50 లక్షల నగదును ఆలయ నిర్వాహకులు అందజేశారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ - కోడేరు

మండల కేంద్రంలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వారి యొక్క విధులను నిర్వర్తించారు. ఈ సందర్భంగా డీఈఓ గా సంతోష్, ఎంఈఓ గా రంజిత్ కుమార్, ప్రిన్సిపాల్ గా శివ శంకర్, వైస్ ప్రిన్సిపాల్ గా శిరీష, వారితో పాటుగా ఉపాధ్యాయులుగా 11 మంది విధులను నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో .కరస్పాండెంట్ సురేష్ ,ప్రిన్సిపాల్ రఫీ, యాజమాన్య బృందము నాగరాజు, రామకృష్ణ, ఉపాధ్యాయులు ఆఫ్రిన్, హబీబా, పుష్ప, లిఖిత ,భార్గవి, లక్ష్మీ ,తదితరులు పాల్గొన్నారు.

యువకునికి ఆర్థిక సహాయం అందజేత

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన రవికుమార్ అనారోగ్యం తో బాధపడుతూ ఆర్థిక పరిస్థితి బాగోలేక ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ యువ నాయకులు గున్నెళ్ళ శ్రీనివాస్ రవి ఇంటి వద్దకు వెళ్ళి పరామర్శించిరూ 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా గున్నేళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ధైర్యంగా ఉండాలని రవి కుమార్ కు సూచించారు.ఎలాంటి అవసరం ఉన్న నాకు తోచిన సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు బాలీశ్వర్ , యాదగిరి, కృష్ణ., యాదగిరి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

తెలకపల్లి : మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో శనివారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి 20 లక్షల మంజూరు చేయగా ఆనిధులతో గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ సి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కృష్ణయ్య,నాయకులు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కుటుంబానికి ఇచ్చిన హామీని విస్మరించకుండా 75 కిలోల బియ్యాని పంపి తన ధాతృత్వాన్ని చాటు కున్నారు. అమ్రాబాద్ జడ్పీటీసీ సభ్యు రాలు, సీబిఎం ట్రస్ట్ చైర్మన్ పర్సన్ డాక్టర్ అనురాధ. అమ్రాబాద్ మండలం, లక్ష్మపూర్ గ్రామానికి చెందిన రామవత్ రవి గత రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెండ్‌లో చనిపోయారు.విషయం తెలుసుకున్న జడ్పీటిసి సభ్యురాలు డాక్టర్ చిక్కుడు అనురాధ శుక్రవారంన మృతుని స్వగృహానికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం 75 కిలోల బియ్యాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని విస్మరించుకుండా బియ్యాన్ని శనివారం లక్ష్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులచే బాధిత కుటుంబానికి అందజేశారు.

విద్యార్థులు పది పరీక్షలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



ప్రతి విద్యార్థిలో తనదైన ఒక శక్తి సామర్థ్యం ఉంటుందని, బోధించే సందర్భంలో విద్యార్థుల శక్తి సామర్థ్యాలను ఉపాధ్యాయులు గుర్తించి వాటిని వెలికి తీయడమే కాకుండా వారిని మరింత ప్రోత్సహించాలని జిల్లా విద్యాధికారి డాక్టర్ గోవిందరాజులు ఉపాధ్యాయులకు సూచించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాఠశాలల మౌళిక సదుపాయాల కల్పన పనులు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించేందుకు తనిఖీ చేసేందుకు శనివారం ఆయన అమ్రాబాద్, పదరా మండలాల్లోని మాచారం, అమ్రాబాద్, ఉర్దూ మీడియం అమ్రాబాద్, జ్యోతితండా, జంగిరెడ్డి పల్లి, పదరా ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాప్రమాణాలను పరిశీలించారు. పాఠశాలకు విద్యార్థులు ప్రతి రోజు వచ్చేటట్లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 3, 4, 5 వ తరగతి విద్యార్థులతో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. ప్రతి విద్యార్థికి యాక్షన్ ప్లాన్ ను తయారు చేయాలని అప్పుడే విద్యార్థి యొక్క సామర్థ్యాలు తెలుస్తుందన్నారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా అంకితభావంతో పది పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. డీఈఓ వెంట సెక్టోరల్ అధికారి బరపటి వెంకటయ్య, మండల విద్యాధికారి బాలకిషన్ ఉన్నారు.

సీపీఎస్ రద్దు చేసేదాకా పోరాడుతాం : టీఎస్ యూటీఎఫ్

కందనూలు : సీపీఎస్ రద్దు చేసేదాకా పోరాడుతామని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. శనివారం కొల్లాపూర్ డివిజన్ లోని పెద్దకొత్తపల్లి ,కోడేరు ,కొల్లాపూర్ ,పెంట్లవల్లి మండలాల్లో టియస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ పక్షాన మార్చి 13 న జరిగే మహబుబ్ నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల పాలిట శాపంగా పరిణమించిన వారి సామాజిక ఆర్థిక భద్రతకు గొడ్డలిపెట్టుగా ఉన్న సిపిఎస్ ను దాని అమలుకు కారణమైన పిఎఫ్ఆర్డీఏ చట్టాన్ని కేంద్రం రద్దు చేయాలన్నారు. విద్యను కార్పోరేటు పరం చేస్తూ తిరోగమన ఆలోచనలను అమలు చేసేలా ఉన్న నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దుచేసి శాస్త్రీయ విలువలను పెంపొందించే విధానాన్ని ప్రవేశపెట్టాలని సీపీఎస్ విధానం రద్దు చేసేదాకా పోరాటం కొనసాగిస్తామని తెలిపారువిద్యారంగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై టీఎస్ యూటిఎఫ్ బలపరిచిన పాపన్నగారి మాణిక్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు.పచారంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డా.యం.శ్రీధర్ శర్మ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య,సీనియర్ నాయకులు బి.నారాయణ, జిల్లా కార్యదర్శులు ఎస్.చంద్రశేఖర్ పి.మహేశ్ బాబు కె.శంకర్ జిల్లా కమిటీ సభ్యులు జి.శివుడు యం.డి.రబ్బానీ పాషా,చంద్రశేఖర్,బజీర్,ఆంజనేయులు లక్ష్మీపతి ఆంజనేయులు మహేశ్ రాజు మల్లయ్య గౌస్ పాషా మహేశ్ రాజేష్ ఖుర్బాన్ అలీ రుక్నుద్దీన్ బాలాజీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఫిల్టర్ వాటర్ మిషన్ల వితరణ

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1983 -84 ఎస్.ఎస్. బ్యాచ్ కు సంబంధించిన పూర్వ విద్యార్థులు పీటర్ వాటర్ మిషన్స్ ను శనివారం వితరణ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదిలేటి ఒక ప్రకటనలో తెలిపారు. పూర్వ విద్యార్థులు పోలా చంద్రమౌళి , చంద్రశేఖర్ ఆచారి , వెంకటేశ్వర్ రెడ్డి, అచ్యుతా రెడ్డి , సుధాకర్ రెడ్డి , మల్లేష్, మొదలగు పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి పాఠశాల విద్యార్థులకు ఫిల్టర్ వాటర్ మంచినీటిని అందించినందుకు మరియు చేయూత ఇచ్చినందుకు పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



పాఠశాల తనిఖీ

గట్టు : మండల పరిధిలోని అకస్మాత్తుగా జడ్పీ సీఈవో మండలంలోని మన ఊరి మనబడి కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ సీఈఓ విజయ నాయక్ చాగదోన బలి గేర స్కూల్స్ పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల యొక్క రిజిస్టర్ లను పరిశీలించారు అక్కడ జరుగుతున్న పనులను కూడా ఆమె పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. అంతేకాకుండా ప్రతిరోజు కూడా వెన్ను ప్రకారంగా విద్యార్థులకు భోజనం పెట్టాలని వంట ఏజెన్సీలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. అనంతరం గొర్లఖాన్ దొడ్డి లో నర్సరీలను పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నయ్య పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు



పేట జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టాలి

నవ తెలంగాణ-నారాయణపేట టౌన్

కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం సింగారం చౌరస్తాలో సిల్క్ డెవలప్మెంట్ సెంటర్లో కంటి వెలుగు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా జరుగుతుందని రాష్ట్రంలోనే పేట జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమంలో మొదటి స్థానంలో చేరుకోవాలని వైద్య శాఖను కలెక్టర్ కోరారు. కంటి వెలుగు కార్యక్రమం జిల్లాలో విజయవంతానికి కృషి చేస్తున్న కంటి వెలుగు టీంను కలెక్టర్ అభినందించారు. పేట జిల్లాలో ఇప్పటివరకు 92,706 స్క్రీనింగ్ చేసుకోవడం జరిగిందని 12,782 మందికి రీడింగ్ గ్లాసులు ఇవ్వడం జరిగిందన్నారు. సబ్ సెంటర్లకు వచ్చే రోగులకు క్షుణ్ణంగా వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. సబ్ సెంటర్ లేనిచో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారి వివరాలను నమోదు చేసుకొని ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. 102 వాహనంలో వైద్య పరీక్షలు నిమిత్తం ప్రతినెల ఆరోగ్య పరిక్షలు నిర్వహించేందుకు తీసుకొని రావాలన్నారు. ఎస్పి ఎనీమియా పరీక్షలు నిర్వహించాలని ఎనిమియా నిర్ధారణ అయితే వారికి మాత్రలు ఇచ్చి వారిని వారానికి ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఎస్పి టెస్టులు చేయాలని ఐరన్ తక్కువ ఉన్నవారికి మాత్రలు ఇవ్వాలని సూచించారు. బర్త్ ప్లాన్ ప్రకారం ప్రసవాలు చేయాలని 100 శాతం ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేయాలన్నారు. ఎనిమియా కేసులు లేకుండా చూడాలని సూచించారు. ఏఎంసీ కి వచ్చినప్పుడు తప్పనిసరిగా ఎనిమియా చెక్ చేయాలని తెలిపారు. కెసిఆర్ కిట్ వివరాలు నమోదు చేయాలని చేస్తున్నారా లేదా సూపర్వైజర్లు పర్యవేక్షించాలన్నారు. ప్రతి ఒక్కరికి టీబి స్క్రీనింగ్ ఎన్సిడి స్క్రీనింగ్ పెంచాలన్నారు. జిల్లాలో 5 ఆర్ బి ఎస్ కే టీం కూడా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమాజంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ రామ్ మోహన్ రావు, డాక్టర్ శైలజ, బిక్షపతి ,డాక్టర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక రుణాలపై రైతులకు అవగాహన

- తక్షణమే రుణాలను చెల్లించండి.
- పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మి కాంత్ రెడ్డి.



నవతెలంగాణ- నర్వ

నర్వ సొసైటీ పరిధిలో దీర్ఘకాలిక రుణాలను పొందిన రైతులకు పిఎసిఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి శనివారం ఆయా గ్రామాలలో పర్యటించి అవగాహన కల్పించారు.ముఖ్యంగా దీర్ఘకాలిక రుణాలను పొంది రుణాన్ని చెల్లించకుండా మొండి బకాయిలు ఉండడంవల్ల కలిగే నష్టాలను రైతులకు వివరించారు.రుణము తీసుకున్న ప్రతి రైతు రుణాన్ని చెల్లించి సొసైటీ అభివృద్ధికి, ఇతర రైతులకు సహకారాన్ని అందించాలన్నారు.మొండి బకాయిలు ఉండి రుణాన్ని చెల్లించని వారికి నోటీసు అందజేసి వారి భూములపై చట్టపరమైన చర్యలను తీసుకునేందుకు వెనుకాడ భూమన్నారు. కాబట్టి ఇప్పటికైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తీసుకున్న రుణాలను తక్షణమే చెల్లించాలన్నారు.రుణాలను చెల్లించిన రైతులను చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు రామేశ్వర్ రెడ్డి రైతులు చిన్న ఎల్లప్ప ,పెద్ద ఎల్లప్ప ,వెంకట్రాములు గౌడ్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

నవ తెలంగాణ- ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్ చెక్ పోస్ట్ పక్కన నుండి సమస్తాపూర్ వెళ్లే రోడ్డు పక్కన జరిగే జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులను శనివారం టెక్నికల్ అసిస్టెంట్ మాణిక్ రావు పరిశీలించి చేసిన ఆర్సిపి బైండింగ్ పనులను పరిశీలించి వాటి కొలతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేస్తే అధిక కూలి గిట్టుబాటు అవుతుందన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ మే ట్లు ఉపాధి కూలీలు పాల్గొన్నారు

నేడు వంట వార్పు కార్యక్రమం

నవ తెలంగాణ- మరికల్

మండల లోని చిత్తనూర్ కంపెనీ దగ్గర వంట వార్పు కార్యక్రమం వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేడు ఆదివారము వివిధ మండల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వ్యతిరేక పోరాట సమితి సభ్యులు తెలిపారు. కంపెనీ రద్దు చేయాలని రైతులు, మహిళలు, 11 రోజులపాటు 54 గ్రామాలలో తిరిగి పాదయాత్ర చేసిన సందర్భంగా ఆదివారం కంపెనీ ఎదుట వంట వార్పు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. వివిధ గ్రామ ప్రజలు మహిళలు,, రైతులు, వివిధ సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తనూర్క ఈ యొక్ మండలి , సభ్యులు మురళి ,చక్రవర్తి ,రామచంద్రయ్య, మల్లేష్, బాలరాజ్, తిమ్మారెడ్డి, చింతలయ్య, పెద్ద 54 గ్రామాలలో గ్రామపంచాయతీ ఆవరణలో,బ్యానర్లు కట్టారు. తెలిపారు. రైతులు అధిక సంఖ్యలోపాల్గొనాలని కోరారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ- మరికల్

మండల కేంద్రంలోని పీస్ ఏంజెల్స్ హై స్కూల్, శ్రీవాణి పాఠశాలలో, మరికల్ మండలంలోని కన్మనూరు ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యా యులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు చక్కగా బోధించడంతో పాటు, అధికారులుగా వ్యవహరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చక్కగా పాఠాలు బోధించిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. స్వపరిపాలన దినోత్సవం విదా ర్థులు కలెక్టర్, డీఈవో, ఎంఈఓ, ప్రిన్సిపాల్గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి, మల్లేష్, రఘు, జీవన్, వేముల వెంకటేశ్వర్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రెడ్డి, పూర్ణిమ, సదన్ రావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మాణిక్య రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ - అలంపూర్

టీఎస్ యుటిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని శనివారం యుటిఎఫ్ నాయకులు అలంపూర్, ఉండవల్లి మండవలాల్లో ప్రచారం నిర్వహించారు. అలంపూర్ మండలంలోని కేజీబీవీ, జడ్పీహెచ్ఎస్ (న్యూప్లాట్స్) పాఠశాల బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల జడ్పీహెచ్ఎస్ జడ్పీ హెచ్ఎస్(హరిజనవాడ) బుక్కాపురం, క్యాతూర్, లింగనవాయి పాఠశాలల్లో, ఉండవల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించి పాపన్నగారి మాణిక్య రెడ్డికి మొదటి ప్రాధాన్య ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిప్పన, జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, జిల్లా కార్యదర్శివి.మదిలేటి, అలంపూర్ మండల అధ్యక్షుడు రాముడు, ప్రధాన కార్యదర్శి ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

ఆలయం దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

నవతెలంగాణు- అలంపూర్

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను శనివారం హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట అలంపూర్ కోర్టు జూనియర్ అసిస్టెంట్ చిన్న రాజు ఉన్నారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ - ధరూర్

జిల్లా కేంద్రాలలో పెండింగ్ లో ఉన్న అన్ని పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. శనివారం జిల్లా కల్లెక్టరేట్ సమావేశ హాలు నందు జిల్లాలోని పునరావాస కేంద్రాల అయిన ర్యాలంపాడు, నాగర్ దొడ్డి, ఆలూరు, చిన్నోని పల్లె సెంటర్లలలో పనులు వేగవంతం పెంచాలన్నారు. చిన్నోనిపల్లి లో పనులు ఎంతవరకు వచ్చాయని, ఎలక్ట్రిసిటీ , విధి లైట్ ల కోసం పోల్స్ లైన్స్ వేశారా, ఎవ్వరైనా ఇల్లు కట్టుకోవాలంటే అంత రెడీగా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రిసిటీ కు సబంధించి గ్రిడ్ సప్లై ఉందా, ఏఈలు అక్కడికి వెళ్లి సరిచూసుకోవాలన్నారు. ఆయా ఊర్లలో ఉన్న సర్పంచులతో మాట్లాడి తెలుసుకోవాలని అన్నారు. నీటి సరఫరా, రోడ్లు ,మిషన్ భగీరథ పైపు లైన్ లకు సంబంధించిన పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ర్యాలంపాడు 593 వాటికీ అప్రూవల్ అయిందన్నారు. 636 పట్టాలు ఇచ్చేశామన్నారు. పెండింగ్లో ఉన్న వాటిని పంపిణి చేయాలన్నారు. ర్యాలంపాడు కు ఎలక్ట్రిసిటీ సంబంధించి ఎస్టిమేట్ ఇవ్వాలన్నారు. మిషన్ భగీరథ అధ్వర్యంలో వాటర్ సప్లై నాగర్ దొడ్డి ఆర్ఆర్ సెంటర్లో పూర్తి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమములో అర్డిఒ రాములు , నీటి పారుదల శాఖ అధికారి ఎస్ఇ శ్రీనివాస రావు , ఈఈ రహిముద్దిన్, మిషన్ భగీరథ ఈ ఈ శ్రీధర్ రెడ్డి , ధరూర్ తహసీల్దార్ నరేష్ , సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ : దారిని కి సంబంధించి టీఎం 33, జిఎల్ఎం, సక్సేషన్, మిస్సింగ్ సర్వేల కు సంబంధించి గత సంవత్సరం డిసెంబర్ నెల వరకు పెండింగ్లో ఉన్న వాటిని రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశం హాల్ నందు అన్ని మండలాల తహసీల్దార్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ధరణి సమస్యలను పరిష్కరించేందుకు తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అయిజ , కేటీదొడ్డి గట్టు మండలాలలో పెండింగ్ ఉన్న వాటిని రెండు రోజుల్లో పూర్తి చేయాలనీ, పట్టే దారు పాస్ పుస్తకాలూ తప్పులు లేకుండా చెక్ చేసి పంపిణి జరగాలన్నారు. మండలాల వారిగా ఎస్సీ స్కాలర్షిప్ కు సంబంధించి ఎన్ని సర్టిఫికెట్లు జారి చేశారని అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ విద్యార్థులకు మీ సేవ లో దరకాస్తు చేసుకొనుటకు అయ్యే కర్చు ఇస్తామని, మార్చి 31 చివరి తేదీ వరకు ఎస్సీ స్కాలర్షిప్ కు సంబంధించి కులం, ఆదాయం సర్టిఫికేట్ లను మీ సేవ వారితో మాట్లాడి సర్తిపికెట్లు ఇప్పించాలనితహసిల్దార్లకు ఆదేశించారు. ఎస్సీ స్కాలర్షిప్ సంబంధించి అలంపూర్ 86, గద్వాల 300 , ఇటిక్యాల 153 దరఖాస్తులు వచ్చాయని తహసిల్దారులు తెలుపగా ,స్కాలర్షిప్ కు సంబంధించి సర్టిఫికెట్లు రాని వాళ్లకు ఒక వారం లో మీసేవ వాళ్ళతో మాట్లాడి సర్టిఫికేట్ విద్యార్థులకు ఇప్పించాలని అన్నారు. 5వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు మికిచ్చిన అప్లికేషన్లు లో కులం,ఆదాయం సర్టిఫికేట్ లేని వారికీ మీసేవ లో త్వరగా ఇచ్చే విధంగా చూడా లన్నారు. ఈ సమావేశంలో అన్ని మండలాల తహసీల్దార్లు , తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్





నవతెలంగాణ - నారాయణపేట టౌన్

ఎమ్మెల్సీ ఎన్నికలను పొగడ్బందీగా నిర్వహించేందుకు పోలింగ్ నిర్వహణ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో మైక్రో అబ్జర్వర్లు,పీఓ పోలీస్, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో పిఓలు మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రధానమైందన్నారు. పిఓ ఎన్నికల నిర్వహణ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఏమైనా అనుమానాలు ఉన్నచో ఇక్కడే నివృత్తి చేసుకోవాలని ఎన్నికల రోజు ఇలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఐదు పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. 664 మంది ఓటర్లు ఉన్నారని 13వ తేదీ ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ముందురోజు అన్ని ఏర్పాట్లు సమకూర్చుకోవడం పోలింగ్ మెటీరియల్ తీసుకోవడం పోలింగ్ నిర్వహణ ప్యాకింగ్ వరకు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.12వ తేదీ రోజు జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల డిస్ట్రిబ్యూషన్ ఉంటుందన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, ఆర్డిఓ రామచంద్రనాయక్, డీఎస్పీ సత్యనారాయణ, జిల్లా అధికారులు కృష్ణమాచారి, డిఈఓ లియాకత్ అలీ, వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మరియు సిఐలు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా ఎన్నికల సంబంధించిన వి వి ప్యాడ్స్ భద్రతను వినియోగదారులు కట్టుదిట్టం చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తెలిపారు. శనివారం జిల్లా అదనపు కలెక్టర్ , కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోధామును తనిఖి చేశారు. వీవీ ప్యాడ్స్ లు భద్రపరిచే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు వచ్చిన 903 వి వి ప్యాడ్స్ ను వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఈవీఎం గోదాములో భద్రపరిచారు. జిల్లా అదనపు కలెక్టర్ ఉదయం 9 గంటలకే ఈవీఎం గోదాంకు చేరుకొని, రెండు పెద్ద వాహనాల్లో వచ్చిన 903 వీవీ ప్యాడ్స్ లను పరిశీలించి ఓపెన్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల సంఘం మరియు ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ హైదరాబాదు ఆదేశానుసారం వి వి ప్యాడ్స్ హైదరాబాద్ ఈసీఎల్ నుంచి జిల్లాకు రావడం జరిగిందన్నారు. అన్ని పెట్టే సంఖ్యలు సరిచూసుకోవాలని వచ్చిన వి వి ప్యాడ్స్ సంఖ్యను హాజరైన రాజకీయ పార్టీనిధుల సమక్షంలో చూయించి భద్రపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్డిఒ రాములు , గద్వాల్ తహసిల్దార్ వెంకటేష్ , సూపరింటెండెంట్ వరలక్ష్మి, రాజు, ఆర్ఐ సురేష్ , వైఎస్ఆర్సీపీ హనుమాన్, కాంగ్రెస్ ఇసాక్ , బి ఆర్ ఎస్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

6 న చలో హైదరాబాద్

నవతెలంగాణ- ధరూర్

కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు 6 న నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకట స్వామి అన్నారు. శనివారం సీఐటీయూ జిల్లా కార్యాలయం ముందు గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ లో కనీస వేతనాలను వెంటనే సవరించాలన్నారు. ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు రంగాల జీవోలను నెంబర్ 21 22 23 24 25 లను గెజిట్ చేయాలని కనీస వేతనం 26,000 నిర్ణయించి రోజుకు 7 గంటల పని వారానికి ఐదు రోజులు పని దినాలు ఉండాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు పీఎఫ్ ఈఎస్ఐ బోనస్ గ్రావిటీ సెలవులు అమలు చేసి వలస కార్మికులకు అంతరాష్ట్ర 1979 చట్టాన్ని అమలు చేసి సరైన సౌకర్యాలు కల్పించాలన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకట స్వామి వీవీ నరసింహ, కాంటాక్ట్ కార్మికులు పీటర్ మత్తయ్య, వెంకటేష్, శేషన్న, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రైవేటు ఆస్పత్రి వైద్యుల నిర్వాకం

- లక్షలతో ఆపరేషన్ చేసి..
- అరకుర వైద్యం చేస్తున్న వైనం
- పట్టించుకొని పాలకులు





నవతెలంగాణ - అయిజ

అయిజ పట్టణ పరిధిలో సన్ రైస్ హాస్పిటల్ ముందు నిరసన కాసుల వేటలో పడ్డ ప్రైవేటు ఆస్పత్రులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి.చిన్ని ఆపరేషన్లకే వేలు, లక్షలు వసూలు చేసే ప్రైవేటు డాక్టర్లు మనిషి ప్రాణాన్ని మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రతిరోజూ ఎక్కడో ఓ చోట ప్రైవేటు వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఎవరో ఒకరు ప్రాణాలు విడుస్తూనే ఉన్నారు. తాజాగా మరో ప్రైవేటు దవాఖాన వైద్యుల నిర్లక్ష్యం బయట పడింది. 11 సంవత్సరాల బాలుడికి డాక్టర్ ఆపరేషన్ చేసి, డ్రెస్సింగ్ సరిగ్గా చేయక పోవడంతో. ఈ దారుణ సంఘటన ఐజ లో జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే గట్టు మండలం బలిగేరి గ్రామానికి చెందిన బోయ నర్సింలు. కుమారుడు విజేంద్ర, కొద్దిరోజుల కిందట అయిజ మండల కేంద్రంలోని సన్ రైజ్ హాస్పిటల్ కి కడుపునొప్పితో 11 సంవత్సరాల బాలుడు చూపించుకోవడానికి వస్తే అపెండెక్స్ అని చెప్పి ఆపరేషన్ చేసి వంపడం జరిగింది.కొన్ని రోజుల తర్వాత మరల కడుపునొప్పి వస్తుందని బాబుని హాస్పిటల్ కి తీసుకొనివస్తే పేగు ప్రాబ్లం ఉంది ఆపరేషన్ చేయాలని చెప్పి ఆపరేషన్ చేసిన డాక్టర్లు ఆపరేషన్ చేయించుకున్న బాబుకి ఇంటికి వెళ్లిపోయాక, మూత్రం మోషన్ రాక ఇబ్బంది పడుతూ బాలుడు కుటుంబ సభ్యులు డాక్టర్ దగ్గరికి వస్తే అప్పెండెక్స్ ఆపరేషన్ విషయంలో మేము ఎలాంటి లోపాలు లేవని మీ ఇష్టం ఎవరికన్నా చెప్పుకోండి ఏమైనా చేసుకోండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో బాలుడి బాధ చూడలేక కుటుంబ సభ్యులు బాబు ఆరోగ్యం ముఖ్యమని వెంటనే కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తల్లిదండ్రులు బాబుని తీసుకెళ్లగా అక్కడ ఆసుపత్రిలో వైద్యులు వైద్యం చేశారు అనంతరం వైద్యులు బాలుడి తల్లిదండ్రులకు వివరిస్తూ బాబుకు అప్పెండెక్స్ ఆపరేషన్ చేశారు కానీ సరిగ్గా చెడుగు డ్రెస్సింగ్ చెయ్యనందున ఈ సమస్య మొదలైందని వైద్యులు చెప్పారంటూ ఇక్కడ వేల రూపాయలు పోసి చివరికి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నాము కనుక మేము దాదాపు అందాజ మొదటిసారి 50,000 రెండోసారి 48000, రూపాయలు హాస్పిటల్ ఫీజులంటు వసూలు చేశారని గతంలో కూడా ఇదే హాస్పిటల్లో ఒకరు మరణించారని బాధితులు సన్ రైస్ హాస్పిటల్ ముందు బదిత కుటుంబం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు.

ఆపరేషన్ లో ఎలాంటి లోపాలు లేవు

మేము చేసిన ఆపరేషన్ లో ఎలాంటి లోపాలు లేవని వివరణ ఇచ్చారు...అనంతరం పోలీస్ బృందం అక్కడికి చేరుకొని పూర్తి విచారణ చేసి తగు న్యాయం చేస్తామని తెలిపారు...

డాక్టర్ విశోక్

కార్యకర్తలకు అండ టిఆర్ఎస్ పార్టీ :ఎమ్మెల్యే

నవ తెలంగాణ-నర్వ

పార్టీ కోసం పని చేసే వారికి టీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే చిట్టెం రాం మోహన్ రెడ్డి అన్నారు. అధ్యక్షుడు,శనివారం నర్వ మండలం జక్కనపల్లి గ్రామానికి చెందిన తెరాస కార్యకర్త తెలుగు వెంకటేష్ సంవత్సరం క్రితం మృతి చెందాడు.టీఆర్ఎస్ ప్రమాద బీమా సభ్యత్వం పొందడంతో బీమా పథకం కింద మంజూరైన రూ.2లక్షల చెక్కును ఎమ్మెల్యే మృతుడి భార్య తెలుగు పల్లవి కి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామా స్థాయి నుంచి పార్టీని పటిష్టపర్చడంలో కార్యకర్తల పాత్ర క్రియాశీలకమైందన్నారు. కార్యక్రమంలో మండలప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్,తెరాస మండల యూత్ ప్రెసిడెంట్ రామన్ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తెలుగు మీడియం లో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతి గదిలో విద్య బోధనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు

శాసన మండలిలో ప్రశ్నించే గళాన్ని వినిపిద్దాం



నవతెలంగాణ- గట్టు

ఉమ్మడి మహబూబ్ నగర్రంగా రెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా జోగులాంబ గద్వాల్ జిల్లా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి. శ్రీధర్ రెడ్డి గట్టు మండలం లో పలు పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులను టీఎస్యుఎస్ మద్దతు తెలిపారు. అయ్యా వలపు వెంకట నారాయణ రెడ్డి కి తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసనమండలి కి పంపాలని ఉపాధ్యాయులను అభ్యర్థించాడు. ఉపాధ్యాయ సమస్యలు అన్నిటిని పరిష్కరిస్తానని సకాలంలో పిఆర్సి ఇప్పించే విధంగా పోరాడుతాడని, సిపిఎస్ ఉద్యోగులకు ఓ పి ఎస్ వచ్చే విధంగా కృషి చేస్తామని చెప్పాడు.317. జీవో ద్వారా నెలకొన్న సమస్యలను అన్నిటిని పరిష్కరిస్తామని తమ అభ్యర్థిని గెలిపించాలని కోరాడు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. శ్రీధర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీకాంత్ రెడ్డి, గట్టు మండల అధ్యక్షులు పరుశరామ్, గట్టు మండల ప్రధాన కార్యదర్శి రాజు సాగర్, గట్టు మండల ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాలు నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ- నర్వ

నర్వ మండల కేంద్రంలో వాల్మీకి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎనిమిది లక్షల విరాళాన్ని అందిస్తున్నట్లు శనివారం మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. ఇంకా ఏమన్నా అవసరమున్న సహాయాన్ని అందించేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. రాష్ట్రంలో అన్ని కులాల అభివృద్ధి కొరకు బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.అనంతరం మక్తల్ ఎమ్మెల్యే నివాసంలో నర్వ మండల వాల్మీకి నాయకులు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని పూలమాలలు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నర్వ మండల వాల్మీకి సంఘం అధ్యక్షులు గడ్డం నర్సింహులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాహేశ్వర్ రెడ్డి పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్, రైతుసంఘం అధ్యక్షుడు లంకాల చిన్నయ్య నర్వ మండల వాల్మీకి సోదరులు సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగాఎన్నికైతే ఉపాధ్యాయ సమస్యలు తీర్చుత

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

ఎమ్మెల్సీగా ఎన్నుకున్నచో ఉపాధ్యాయ సమస్యలు తీరుస్తానని ఎస్-ఎల్టిఏ బలపరిచిన బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ బీసీటీఏ అభ్యర్థి రిటైర్డ్ డి ఈ ఓ డాక్టర్ ఎస్. విజయ్ కుమార్ అన్నారు. శనివారం ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలోని హిందీ ప్రచార సమితిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యా విధానంలో మార్పులు తీసుకొస్తానని ఉపాధ్యాయ సమస్యలు, భాష ఉపాధ్యాయ పండితుల సమస్యలు, వ్యాయామ ఉపాధ్యాయ సమస్యలు తీరుస్తానని అన్నారు. ఎన్నో దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న భాషా ఉపాధ్యాయ ఉన్నతీకరణ సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. జీవో నెంబర్ 317 వరంగా నష్టపోయిన ఉపాధ్యాయులందరికీ సమన్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తానని కేజీబీవీ, మోడల్ స్కూల్ లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను తీర్చి వారి క్రమబద్ధీకరణకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. కాబట్టి ఉపాధ్యాయులు అందరూ తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని కోరారు

హనుమాన్ కాలనీలో నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా. గద్వాల పట్టణం ఏడో వార్డు పిల్లిగుండ్ల హనుమాన్ కాలనీలో నూతన కమిటీ కాలనీ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. పిల్లిగుండ్ల హనుమాన్ కాలనీ అభివృద్ధి కమిటీగా నామకరణంతో నూతన కమిటీ. అధ్యక్షులుగా తెలుగు సాయిబాబా. ఉపాధ్యక్షులుగా జి మధు, కుమ్మరి ఆంజనేయులు, ప్రసాద్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఈ .సుదర్శన్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా అక్కల మోహన్,దుబ్బ రాముడు. కోశాధికారిగా1 దామ తిమ్మప్ప.. సహాయ కోశాధికారిగా..2. బ్రహ్మం.. లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కోర్టు సిబ్బంది పని బేష్

నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లా కోర్టులో పనిచేస్తున్న పీపీలు ఏపీపీలు పోలీస్ సిబ్బంది పని బేష్ ఉందని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. శనివారం పోలీస్ ప్రధాన కార్యాలయంలో కోర్టు పీపీ, ఏపీపీలకు ప్రశంసా పత్రాల జిల్లా ఎస్పీ కే నరసింహ బహుకరించారు. అనంతరం సమీక్షలు ఆయన మాట్లాడుతూ కేసులలో శిక్ష పడేటట్లు కృషి చేసిన పి.పి జనార్ధన గారికి, అడిషనల్ పీపీ గ్రేడ్ వన్ రామ్ బక్ష్ గారికి, ఏపిపిలు స్వదేశ్, చంద్రశేఖర్, వెంకట్ రాములు, రాజు గౌడ్, బాబురావు, లకు ఎస్పీ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించడం జరిగినది, ఇకముందు కూడా ఒక్క నేరస్తులు కూడా శిక్ష నుండి తప్పించుకోకుండా కృషి చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పి పి జనార్దన్, అదనపు పీపీ గ్రేడ్ వన్ రామ్ బక్ష్, డీ.ఎస్.పి శ్రీ వెంకట రమణ రెడ్డి, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్, కోర్టు కానిస్టేబుళ్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందికి ఇంటి టాక్సీ చెల్లింపు

నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మున్సిపల్ కౌన్సిలర్ ఖాజా మైనోద్దీన్ కు సంబంధించిన ఇంటి ట్యాక్స్ ను మున్సిపల్ సిబ్బందికి చెల్లించి ఆదర్శంగా నిలిచారు.వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు కొత్తకోట మున్సిపల్ సిబ్బంది ఇంటింటికి తిరిగి పెండింగ్ బకాయిలు వసూలు చేస్తుండగా కౌన్సిలర్ ఖాజా మైనోద్దీన్ ఇంటి నెంబర్ 18-147/ కు సంబంధించిన ఇంటి టాక్సీ 4206/- రూపాయలు పెండింగ్లో ఉండగా చెల్లించి మున్సిపల్ సిబ్బందికి సహకరించి ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి రమేష్ నాయక్,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వసీం ఖాన్,ఐటిఐ కార్యదర్శి ఎండి మజీద్,క్యూఆర్ ఫంక్షన్ హాల్ నిర్వాహకులు షబ్బీర్ అహ్మద్,వెల్డింగ్ మోయిన్,బిల్ కలెక్టర్లు మమత,రవి నాయక్,ఎండి మక్బూల్,కృష్ణయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.